

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 459 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 9 ఆగస్టు 2025 | వెల : 4/-



## నీటిపారుదల శాఖలో పదోన్నతులు, బదిలీలు

- అవసరమైన అనుమతులపై త్వరలో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ
- ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు త్వరగా ప్రారంభించాలి
- ముఖ్యమైన ప్రాజెక్టు 9 కి.మీ పనికే నిలిచిపోవడం దురదృష్టకరం
- ఎస్ఎల్‌బీసీ పూర్తి కానందున ఎత్తిపోతలకు ఏటా రూ.750 కోట్లు ఖర్చవుతోంది.
- ఎన్జీఆర్ఐ సర్వేతో భూగర్భం కి.మీ దిగువ వరకు మ్యాపింగ్ చేయొచ్చు.

హైదరాబాద్

ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు త్వరగా ప్రారంభించాలని అధికారులను రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆదేశించారు. అవసరమైన అనుమతులపై త్వరలో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ నిర్వహిస్తారని చెప్పారు. శుక్రవారం నీటిపారుదశాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో మంత్రి సమీక్ష నిర్వహించారు. మూడు దశాబ్దాల తర్వాత నీటిపారుదల శాఖలో పదోన్నతులు, బదిలీలు జరుగుతున్నట్లు చెప్పారు. "ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదం తర్వాత నిపుణుల కమిటీ సిఫార్సులతో తిరిగి పనులు మొదలుపెట్టాలి. ముఖ్యమైన ప్రాజెక్టు 9 కి.మీ పనికే నిలిచిపోవడం దురదృష్టకరం. - మిగతా3లో

## బీజేపీ కోర్టులోకి బంతి?

- ఘోష్ కమిషన్.. కాంగ్రెస్ దారెటు
- బ్యారేజీ దెబ్బతిన్న విషయంపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో కమిషన్ ఏర్పాటు
- దాదాపు 16 నెలలు విచారణ చేసి ఒక నివేదిక సమర్పించారు
- ఇందులో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్‌రావులతో పాటు పలువురు అధికారుల పాత్రను తప్పుపట్టింది.
- ఈ నివేదిక పేరుతో కొన్ని అరెస్టులు కూడా జరగవచ్చని అంచనా



హైదరాబాద్

తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టుకు చెందిన మేడిగడ్డ బ్యారేజీ కుంగిన ఘట్టంపై రాజకీయ దుమారం కొనసాగుతూనే ఉంది. బ్యారేజీ దెబ్బతిన్న విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో కమిషన్ ఏర్పాటు చేసింది. దాదాపు 16 నెలలు విచారణ చేసి ఒక నివేదిక సమర్పించారు. ఇందులో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్‌రావులతో పాటు పలువురు అధికారుల పాత్రను తప్పుపట్టింది. అలాగే ప్రస్తుతం బీజేపీ ఎంపీ, ఆనాటి ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్‌ను - మిగతా3లో

## అమెరికాకు షాకిచ్చిన భారత్

- ఆయుధ కొనుగోలు ఒప్పందాలకు తాత్కాలికంగా బ్రేక్
- డొనాల్డ్ ట్రంప్ అదనంగా 25 శాతం సుంకాలను విధించడంతో ప్రతిగా ఈ నిర్ణయం
- తాజా పరిణామాలతో ఇరుదేశాల మధ్య సంబంధాలు గత కొన్ని దశాబ్దాల్లో ఎన్నడూ లేనంత కనిష్ఠ స్థాయికి పడిపోయాయి



## ఎస్సీఓ సదస్సుకు రండి.. ప్రధాని మోదీకి చైనా ఆహ్వానం

- 2020లో గల్వాన్ లోయలో జరిగిన హింసాత్మక ఘర్షణల తర్వాత ప్రధాని మోదీ తొలిసారి చైనాలో పర్యటించనున్నారు.
- ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో టియాంజిన్‌లో ఎస్సీఓ సదస్సు
- కాగా గల్వాన్ ఘర్షణల అనంతరం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి



## 'ఉజ్వల' కొనసాగింపు, సాంకేతిక విద్యకు 'మెరిట్' స్కీమ్..

- కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలు
- 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఇందుకోసం రూ.12,000 కోట్లు
- ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద గ్యాస్ సిలిండర్లను కేంద్రం సబ్సిడీపై అందిస్తోంది.
- దేశ వ్యాప్తంగా 10.33 కోట్ల లబ్ధిదారులకు ప్రయోజనం

## ఆ 665 పేజీల నివేదిక ఇవ్వండి

- సీఎస్ రామకృష్ణారావుకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు విజ్ఞప్తి
- కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ ఏదైతే 665 పేజీల నివేదిక ఇచ్చిందో దాన్ని తమకు ఇవ్వాలని కోరారు.
- ఇదిలా ఉంచితే, కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసిన సంగతి తెలిసిందే
- ఆ నివేదికను అసెంబ్లీలో పెట్టకముందే పరిశీలించాలనే యోచనలో బీఆర్ఎస్ ఉన్నట్లు తెలుస్తోంది.



## నీట మునిగిన నగరం




- రాత్రంతా పడుతున్న వాన జనాలను టెన్షన్ పెట్టించింది
- ఆకాశానికి చిల్లుపడిందా అన్నట్టుగా క్లౌడ్ బరస్ట్ అయినట్టుగా మేగమంతా వచ్చి భాగ్యనగరంపై పడింది.
- రికార్డు స్థాయిలో కురిసిన వాన భయపెట్టింది
- కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు నీట మునిగిపోయాయి

హైదరాబాద్

కుండపోత వర్షానికి హైదరాబాద్ ఆగమైంది. రాత్రంతా పడుతున్న వాన జనాలను టెన్షన్ పెట్టించింది. ఆకాశానికి చిల్లుపడిందా అన్నట్టుగా క్లౌడ్ బరస్ట్ అయినట్టుగా మేగమంతా వచ్చి భాగ్యనగరంపై పడింది. సాయంత్రం ఇళ్లకు బయల్దేరే ఉద్యోగులు, శ్రావణ శుక్రవారం పూజల కోసం సామాగ్రి కొనుక్కునేందుకు బయటకు వచ్చిన వారంతా తడిసి ముద్దై దారులు వెతుక్కొని ఇంటికి చేరారు. రికార్డు స్థాయిలో కురిసిన వాన భయపెట్టింది ఉదయం ఉక్కపోతతో అల్లాడిపోయిన జనం సాయంత్రానికి వాతావరణం చల్లబడటంతో కాస్త ఉపశమనం పొందారు. - మిగతా3లో



## 'ఓటు హక్కుపై మీరు దాడి చేస్తే.. మీపై మేం దాడి చేస్తాం

- ఈసీకి రాహుల్‌గాంధీ వార్నింగ్
- ఇది కేవలం తన గొంతుక కాదు.. యావత్ హిందుస్థాన్ గొంతుక
- లోక్‌సభ ఎన్నికల్లో భారీగా అవకతవకలు జరిగాయి
- ఎన్నికల మోసం ఫిర్యాదుపై తన నుంచి ఈసీ అఫిడవిట్ కోరింది
- తాను ఇప్పటికే లోక్‌సభలో రాజ్యాంగంపై ప్రమాణం చేశా
- రాజ్యాంగ మౌలిక సూత్రం 'ఒక వ్యక్తి, ఒక ఓటు'
- ఎన్నికల కమిషన్ రాజ్యాంగం కోసం పనిచేయాలి.. బీజేపీ కోసం కాదు

## కేసీఆర్ కూతురు, అల్లుడు ఫోన్లు కూడా ట్యాప్ చేశారు

- అధికారులు నా ఫోన్ ట్యాపింగ్ వివరాలు చూపెట్టిన తర్వాత నేను షాక్‌కు గురయ్యాను
- మావోయిస్టుల ఫోన్ ట్యాపింగ్ చేయాల్సింది నా ఫోన్ ట్యాప్ చేశారు
- హరీశ్‌రావు, రేవంత్ రెడ్డి ఫోన్లు కూడా ట్యాప్ చేశారు.
- ఎస్ఐబీను సొంత అవసరాలకు కేటీఆర్ వాడుకున్నారు
- కేసీఆర్ దగ్గర పనిచేసిన మంత్రుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు.
- ట్యాపింగ్ కేసు నిందితులకు ఉరిశిక్ష వేసినా తప్పు లేదు
- కేంద్ర మంత్రి బండి సంజయ్



హైదరాబాద్

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో భారీ ఎత్తున ఫోన్ ట్యాపింగ్ జరిగిందని కేంద్ర హెూంశాఖ సహాయం మంత్రి బండి సంజయ్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆయన స్టేట్‌మెంట్‌ను సిట్ అధికారులు రికార్డు చేశారు. విచారణ అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. ఎక్కువగా తన ఫోన్ కాల్స్‌నే ట్యాప్ చేశారన్నారు. "ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించి గతంలోనే నోటీస్ ఇచ్చారు. ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో విచారణకు ఆలస్యం జరిగింది. అధికారులు నా ఫోన్ ట్యాపింగ్ వివరాలు - మిగతా3లో

# అమెరికాకు షాకిచ్చిన భారత్..

అగ్రరాజ్యం అమెరికాకు భారత్ షాకిచ్చింది. అమెరికాతో కీలకమైన ఆయుధ కొనుగోలు ఒప్పందాలకు భారత్ తాత్కాలికంగా బ్రేకులు వేసింది. భారత ఎగుమతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనంగా 25 శాతం సుంకాలను విధించడంతో ప్రతిగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు రాయిటర్స్ ఓ కథనం ప్రచురించింది. తాజా పరిణామాలతో ఇరుదేశాల మధ్య సంబంధాలు గత కొన్ని దశాబ్దాల్లో ఎన్నడూ లేనంత కనిష్ఠ స్థాయికి పడిపోయాయి. భారత్ తాజాగా తీసుకున్న అనూహ్య నిర్ణయంతో సుమారు 3.6 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.30 వేల కోట్లు) విలువైన రక్షణ ఒప్పందాలు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ఇందులో భారత సైన్యం కోసం స్ట్రైకర్ యుద్ధ వాహనాలు, జావెలిన్ యాంటీ-ట్యాంక్ క్షిపణులతోపాటు, నౌకాదళం కోసం ఆరు బోయింగ్ పీ-8%×% గూఢచార విమానాల కొనుగోలుకు సంబంధించిన ఒప్పందాలు కూడా ఉన్నాయి. ఈ ఒప్పందాలను ఖరారు చేసేందుకు భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ త్వరలో వాషింగ్టన్‌లో పర్యటించాల్సి ఉండగా తాజా నిర్ణయంతో ఆ పర్యటన రద్దయినట్టు సమాచారం. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూ ఉక్రెయిన్‌తో యుద్ధానికి భారత్ ఆర్థికంగా పరోక్షంగా సహకరిస్తోందని ఆగస్టు 6న డొనాల్డ్ ట్రంప్ ఆరోపించారు. దాన్ని కారణంగా చూపుతూ భారత ఎగుమతులపై అదనంగా 25 శాతం సుంకాన్ని విధించారు. దాంతో మొత్తం సుంకాలు 50 శాతానికి చేరాయి. అయితే ట్రంప్ ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. అమెరికా, ఐరోపా దేశాలు కూడా తమ ప్రయోజనాల కోసం రష్యాతో వాణిజ్యం కొనసాగిస్తున్నాయని, తమను మాత్రమే



అన్యాయంగా లక్ష్యంగా చేసుకున్నారని విమర్శించింది. అమెరికా గనుక రష్యాలా సమాన ధరకు చమురును సరఫరా చేస్తే, రష్యా నుంచి దిగుమతులు తగ్గించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని భారత్ తెలిపింది. ట్రంప్ బెదిరింపు ధోరణి, దేశంలో పెరుగుతున్న అమెరికా వ్యతిరేక జాతీయవాదం కారణంగా ప్రధాని మోదీకి ఈ విషయంలో రాజకీయంగా ముందుకు వెళ్లడం కష్టంగా మారిందని, అందుకే తాజా నిర్ణయం తీసుకున్నారని నిపుణులు విశ్లేషిస్తున్నారు. అయితే ప్రస్తుతానికి ఇరుదేశాల మధ్య రక్షణ భాగస్వామ్యం, నిఘా సమాచార మార్పిడి, సంయుక్త సైనిక విన్యాసాలు యథా విధిగా కొనసాగుతున్నాయని భారత అధికారులు తెలిపారు. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆయుధ దిగుమతిదారుగా ఉన్న భారత్.. ప్రధానంగా రష్యాపై ఆధారపడినా ఇటీవలి కాలంలో ఫ్రాన్స్, ఇజ్రాయెల్, అమెరికా నుంచి కొనుగోళ్లను పెంచింది.

## అభ్యంతరాలు చెప్పడానికి ఆలస్యమెందుకు?.. రాహుల్‌కు ఈసీ ప్రశ్న

**ఇంటర్నెట్ డెస్క్:** భాజపా, ఎన్నికల సంఘం కలిసి ఎన్నికల్లో 'భారీ నేరపూరిత మోసానికి' పాల్పడ్డాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న సంచలన ఆరోపణలపై ఎలక్షన్ కమిషన్ ఆగ్రహం వ్యక్తంచేసింది. బిహార్‌లో 65 లక్షల ఓట్లను తొలగిస్తున్నామని తాము ఆగస్టు 1న ప్రకటన విడుదల చేసినా.. మార్పులు చేర్పులపై ఇప్పటివరకు ఏ పార్టీ తమను సంప్రదించలేదని ఈసీ స్పష్టం చేసింది. ఓట్ల తొలగింపుపై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సైతం ముసాయిదాపై ఇంతవరకు ఎటువంటి అభ్యంతరాలు నమోదు చేయలేదని పేర్కొంది. అభ్యంతరాలు చెప్పడానికి ఆయన ఎందుకింత ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించింది. తాము విడుదల చేసిన ఓట్ల తొలగింపు ముసాయిదాపై తన అభ్యంతరాలను రాహుల్ గాంధీ ఇప్పుడు కాకుండా ఎప్పటిలాగే బిహార్ ఎన్నికలు పూర్తయ్యాక మాత్రమే ఇస్తారేమోనని ఈసీ వ్యంగ్యాస్త్రాలు విసిరింది. ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, హరియాణా, కర్ణాటకలోని పలు ప్రాంతాల్లో ఎన్నికల సమయంలో జరిగిన ఓట్ల చోరీ గురించి రాహుల్ గాంధీ ఎన్నికల సంఘాన్ని హెచ్చరించిన అనంతరం ఈసీ ఈ వ్యాఖ్యలు చేసింది.

ఎన్నికల రిగ్గింగ్‌కు సంబంధించి రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలకు తగిన ఆధారాలు సమర్పించాలని ఎన్నికల కమిషన్ రాహుల్‌ను సవాల్ చేయడంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ఆగ్రహం వ్యక్తంచేశారు. మహారాష్ట్ర, హరియాణా మొదలైన ప్రాంతాల్లో ఎన్నికల సమయంలో అవకతవకలు జరిగినట్లు పేర్కొన్న వెంటనే ఈసీ ఆ విషయంలో దర్యాప్తు చేయడం మానేసి.. రాహుల్‌గాంధీ తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని దబాయిస్తోందన్నారు. అసలు




దర్యాప్తే చేయనప్పుడు ఆయన వాదనలు తప్పని ఎన్నికల కమిషన్‌కు ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. తాము సమర్పించిన ఆధారాలు ఈసీ ముందే ఉన్నాయని.. వాటిని పరిణగణలోకి తీసుకొని దర్యాప్తు చేయాలని సూచించారు. తాము ఆందోళన వ్యక్తంచేస్తోంది కేవలం ఒక పార్టీ గురించి మాత్రమే కాదని.. దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థ గురించని ఆమె పేర్కొన్నారు.

ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోండి: రాహుల్ గాంధీ

రాజ్యాంగ విలువలను అపహాస్యం చేసేటప్పుడు, రాజ్యాంగంపై దాడి చేసేటప్పుడు ఎన్నికల అధికారులు ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోవాలని రాహుల్ గాంధీ హెచ్చరించారు. ఎన్నికల్లో అవకతవకలకు పాల్పడిన వారిని పట్టుకోవడానికి ఎక్కువ సమయం పట్టినా.. ఎప్పటికైనా తప్పనిసరిగా వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. తాను చేస్తున్న ఆరోపణలపై ప్రమాణం చేయాలని ఈసీ చేస్తున్న డిమాండ్‌ను తిప్పికొట్టారు. తాను ఇప్పటికే ఎంపీగా పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగంపై ప్రమాణం చేశానన్నారు.

# వృద్ధుడు.. నలుగురు మహిళలు..
# ఇవేం ట్విస్టులు రా సామీ!

**ముంబై:** సైబర్ నేరాలపై ప్రభుత్వాలు, పోలీసులు అవగాహన కల్పిస్తున్నప్పటికీ.. సైబర్ మోసగాళ్ల చేతిలో అమాయకులు సులభంగా మోసపోతునే ఉన్నారు. దేశంలో రోజురోజుకు ఇలాంటివి అనేక ఘటనలు వెలుగుచూస్తున్నాయి. యువతే కాదు.. వృద్ధులు సైతం వలపు వలలో పడుతున్నారు. వారి బలహీనతల్ని ఆసరాగా చేసుకుని నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. తాజాగా ముంబైలో 80 ఏళ్ల వ్యక్తి ఫ్రెండ్ రిక్వెస్ట్ అంగీకరించి.. సైబర్ మోసానికి గురై రూ.9 కోట్లు పోగొట్టుకున్నాడు. ముంబైకి చెందిన వృద్ధుడు 2023 సంవత్సరం ఏప్రిల్ నెలలో ఫేస్‌బుక్‌లో షార్వి అనే మహిళకు ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపించగా.. ఆ రిక్వెస్ట్ అంగీకరించలేదు. అయితే, కొన్ని రోజుల తర్వాత షార్వి ఖాతా నుంచి ఫ్రెండ్ రిక్వెస్ట్ వచ్చింది. దీంతో ఆ వృద్ధుడు అంగీకరించాడు. ఇద్దరూ చాటింగ్ ప్రారంభించారు. ఫోన్ నెంబర్లు కూడా ఇచ్చి పుచ్చుకున్నారు. అప్పుడే అసలు కథ మొదలైంది. తన భర్త నుంచి దూరమై పిల్లలతో ఉన్నట్లు నాటకానికి తెర తీసింది. ప్రస్తుతం తన పిల్లలు అనారోగ్యంతో ఉన్నారని.. తనకు కొంత డబ్బు అవసరం అంటూ వాపోయింది. దీంతో కరిగిపోయిన ఆ వృద్ధుడు నగదును పంపించాడు. ఈ క్రమంలో కొన్ని రోజుల తర్వాత కవిత అనే మహిళ వాట్సాప్‌లో మెసేజ్‌లు పంపడం ప్రారంభించింది. షార్వి స్నేహితురాలిగా పరిచయం చేసుకున్న ఆమె. ఆ వృద్ధుడికి అసభ్యకర సందేశాలు పంపడం ప్రారంభించింది. అనంతరం డబ్బు డిమాండ్ చేయడం మొదలుపెట్టింది. ఇదిలా ఉండగా.. మరో ట్విస్ట్ చోటుచేసుకుంది. షార్వి సోదరి నంటూ మరో మహిళా దివాజ్ సందేశాలు పంపించడం మొదలు పెట్టింది. షార్వి చనిపోయిందని.. ఆస్పత్రి బిల్లు చెల్లించాలని స్క్రీన్ షాట్‌లు



కూడా పంపించింది. దీంతో ఆ వృద్ధుడు డబ్బులు పంపించాడు. అనంతరం తిరిగి దినాజ్‌ను డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరాడు. దీంతో ఆమె ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించింది. ఇదిలా సాగుతుండగా.. ఇంతలోనే జాస్మిన్ అనే మరో మహిళ మెసేజ్ పంపించింది. దినాజ్ స్నేహితురాలినంటూ సాయం చేయాలని అభ్యర్థించింది. దీంతో ఆమెకు కూడా ఆ వృద్ధుడు డబ్బు పంపించాడు. ఇలా ఏప్రిల్ 2023 నుంచి జనవరి 2025 వరకు రూ. 8.7 కోట్లు పంపించాడు. ఇంతటితో ఆ వృద్ధుడు ఆగలేదు.. ఇక ఖాతాలో నగదు అయిపోవడంతో కోడలి దగ్గర రూ.2లక్షలు అప్పుతీసుకున్నాడు. మరింత డబ్బు కావాలంటూ ఆ మహిళలు కోరడంతో కుమారుడి దగ్గర కూడా రూ. 5 లక్షలు అడిగాడు. దీంతో అనుమానం వచ్చి కొడుకు తండ్రిని నిలదీయగా.. ఆ డబ్బు ఎందుకు అవసరమో చెప్పాడు. దీంతో అసలు విషయం బయటపడింది. చివరికి మోసపోయానని తెలుసుకున్న ఆ వృద్ధుడు ఆస్పత్రి పాలయ్యాడు. మోసంపై జూలై 22న సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు నమోదైంది. దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. వృద్ధుడిని మోసం చేసిన నలుగురు మహిళలు తెలిసిన వారై ఉండవచ్చని అనుమానిస్తున్నారు.

## ఎస్సీఓ సదస్సుకు రండి..
## ప్రధాని మోదీకి చైనా ఆహ్వానం



భారత్ - చైనా దేశాల మధ్య సంబంధాల విషయంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ నెలాఖరులో టియాంజిన్ నగరంలో జరగనున్న షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు రావాలని ప్రధాని నరేంద్ర మోదీ కి శుక్రవారం చైనా అధికారికంగా ఆహ్వానం పలికింది. 2020లో గల్వాన్ లోయలో జరిగిన హింసాత్మక ఘర్షణల తర్వాత ప్రధాని మోదీ తొలిసారి చైనాలో పర్యటించనున్నారు. ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో టియాంజిన్‌లో ఎస్సీఓ సదస్సు జరగనుంది. ఈ సదస్సుకు భారత ప్రధాని మోదీ హాజరుకానున్న విషయాన్ని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి గువో జియాకున్ బీజింగ్‌లో జరిగిన మీడియా సమావేశంలో ధృవీకరించారు. కాగా గల్వాన్ ఘర్షణల అనంతరం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దాదాపు నాలుగేళ్ల పాటు సరిహద్దుల్లో ఉద్రిక్తతలు కొనసాగాయి. అయితే ఇటీవల వాస్తవాధీన రేఖ వెంబడి గస్తీ విషయంలో ఇరుదేశాల మధ్య ఒక అంగీకారం కుదరడంతో ప్రతిష్టంభన వీడింది. ఈ సానుకూల వాతావరణంలోనే ప్రధాని మోదీ పర్యటన ఖరారైంది. 2019 తర్వాత మోదీ చైనాలో పర్యటించడం ఇదే ప్రథమం. ఈ పర్యటనకు ముందు ఇరు దేశాల మధ్య సంబంధాలను సాధారణ స్థితికి తెచ్చేందుకు ఉన్నతస్థాయి సమావేశాలు జరిగాయి. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఇటీవలే చైనాలో పర్యటించారు. ముఖ్యంగా ఉగ్రవాదంపై ద్వంద్వ వైఖరిని విడనాడాలని, లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని అజిత్ దోవల్ ఎస్సీఓ భద్రతా సలహాదారుల సమావేశంలో గట్టిగా చెప్పారు. కాగా భారత్, చైనా, రష్యా, పాకిస్థాన్ సహా మొత్తం పది దేశాలు సభ్యులుగా ఉన్న షాంఘై సహకార సంస్థను 2001లో స్థాపించారు. ఈ ఏడాది టియాంజిన్‌లో జరిగే సదస్సు ఎస్సీఓ చరిత్రలోనే అతిపెద్ద సదస్సుగా నిలవనుందని చైనా వెల్లడించింది. సుమారు 20 దేశాల అధినేతలు, 10 అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొననున్నారు.

## 'ఉజ్వల' కొనసాగింపు,
## సాంకేతిక విద్యకు 'మెరిట్' స్కీమ్..

**ఇంటర్నెట్ డెస్క్:** ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశఐన కేంద్ర క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకాన్ని కొనసాగించేందుకు ఆమోదం తెలిపింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఇందుకోసం రూ.12,000 కోట్లు కేటాయించింది. సాంకేతిక విద్యా సంస్థల అభివృద్ధికి 'మెరిట్' పథకానికి ఆమోదం తెలిపిన కేంద్ర క్యాబినెట్.. ఇందుకోసం రూ.4,200 కోట్లు కేటాయించేందుకు ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద గ్యాస్ సిలిండర్‌ను కేంద్రం సబ్సిడీపై అందిస్తోంది. దీన్ని 2025-26 ఆర్థిక సంవత్సరానికి కొనసాగించేందుకు కేంద్రం నిర్ణయించగా.. దేశ వ్యాప్తంగా 10.33 కోట్ల లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనుంది. సాంకేతిక విద్యా అభివృద్ధికి 'మెరిట్' పథకానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మొత్తం రూ.4,200 కోట్లు కేటాయించింది. 275 సాంకేతిక విద్యా సంస్థల్లో దీనిని అమలు చేయనున్నారు. నైపుణ్యాలు, ఉపాధి అవకాశాల పెంపు ప్రధాన లక్ష్యంగా చేపడుతున్న ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా 7.5 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనున్నట్లు అంచనా. వీటితోపాటు అస్సాం, త్రిపురలకు రూ.4,250 కోట్లతో ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ, తమిళనాడులో మరక్కానం-పుదుచ్చేరి నాలుగు లేన్ల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపింది. మంత్రివర్గ నిర్ణయాలను కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.



## 'ఓటు హక్కుపై మీరు దాడి చేస్తే..
## మీపై మేం దాడి చేస్తాం'..

భారత ప్రజలకు రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కుపై మీరు దాడిచేస్తే, మీపై మేం దాడి చేస్తామని కాంగ్రెస్ అగ్రనేత లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేంద్ర ఎన్నికల సంఘంను హెచ్చరించారు. లోక్‌సభ ఎన్నికల్లో భారీగా అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ శుక్రవారం బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో నిర్వహించిన నిరసన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ మాట్లాడుతూ.. ఇది కేవలం తన గొంతుక కాదని, యావత్ హిందుస్థాన్ గొంతుక అని స్పష్టం చేశారు. ఎన్నికల మోసం ఫిర్యాదుపై తన నుంచి ఈసీ అఫిడవిట్ కోరిందని, కానీ తాను ఇప్పటికే లోక్‌సభలో రాజ్యాంగంపై ప్రమాణం చేశానని రాహుల్ గుర్తుచేశారు. రాజ్యాంగ మౌలిక సూత్రం 'ఒక వ్యక్తి, ఒక ఓటు' అని, ఈసీ అధికారులు దానిపైనే దాడి చేస్తున్నారని విమర్శించారు. మీరు పేదలపై దాడి చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఎన్నికల్లో మోసం చేసి సులభంగా తప్పించుకోవచ్చని అనుకుంటే పొరపాటని, సమయం పట్టినా మిమ్మల్ని ఒక్కొక్కరిగా పట్టుకుంటామని రాహుల్ వార్నింగ్ ఇచ్చారు. బెంగళూరు సెంట్రల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఒక్క మహాదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌పై మాత్రమే తాము దృష్టి సారించామని, అక్కడ బీజేపీ, ఈసీ కుమ్మక్కై మోసానికి పాల్పడినట్లు స్పష్టమైన ఆధారాలు లభించాయని రాహుల్‌గాంధీ ఆరోపించారు. మహాదేవపురలో మొత్తం 6.5 లక్షల ఓటర్లు ఉంటే, అందులో 1.25 లక్షల ఓట్లను దొంగిలించారని, అంటే ప్రతి ఆరుగురిలో ఒక ఓటును తారుమారు చేశారని రాహుల్‌గాంధీ చెప్పారు. ఈ మోసం ఐదు ప్రధాన పద్ధతుల్లో జరిగిందని ఆరోపించారు.

**ఇవీ రాహుల్ చెప్పిన అక్రమాలు..**

1. సుమారు 12,000 మంది నకిలీ ఓటర్లు ఐదారు పోలింగ్ బూత్‌లలో ఓటు వేశారు.
2. దాదాపు 40,000 ఓట్లను నకిలీ ఐడీలతో నమోదు చేశారు.
3. ఒకే ఇంటి చిరునామాపై వందల ఓట్లు నమోదు చేశారు. ఒక బీజేపీ నేత ఇంట్లో 40 మంది ఓటర్లు ఉన్నట్లు చూపగా, తాము వెళ్లి చూస్తే అక్కడ ఎవరూ లేరు.
4. దాదాపు 4,000 మంది ఓటర్లకు ఫొటోలు లేవని, ఉన్నా అవి అస్పష్టంగా ఉన్నాయి.
5. ఫారం 6 ద్వారా కొత్తగా చేర్చిన 34 వేల ఓట్లలో చాలామంది 89 నుంచి 95 ఏళ్ల మధ్య వయసు వారే ఉండటం అనుమానాలకు తావిస్తోంది.

వీటిపై రాహుల్‌గాంధీ మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ రాజ్యాంగం కోసం పనిచేయాలి కానీ బీజేపీ కోసం కాదని హితవు పలికారు. దేశవ్యాప్త ఎలక్ట్రానిక్ ఓటర్ల జాబితాను, పోలింగ్ వీడియో రికార్డింగ్‌లను విడుదల చేస్తే ఈ మోసం కేవలం కర్ణాటకకే పరిమితం కాలేదని, దేశవ్యాప్తంగా జరిగిందని నిరూపిస్తామని రాహుల్ సవాల్ విసిరారు.

సూర్య



# కేసీఆర్ కూతురు, అల్లుడు ఫోన్లు కూడా ట్యాప్ చేశారు

-మొదటిపేజీ తరువాయి

చూపెట్టిన తర్వాత నేను షాక్‌కు గురయ్యాను. మావోయిస్టుల ఫోన్ ట్యాపింగ్ చేయాల్సింది నా ఫోన్ ట్యాప్ చేశారు. హరీష్‌రావు, రేవంత్ రెడ్డి ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. వావి వరసలు లేకుండా ఫోన్ ట్యాప్ చేశారు. కేసీఆర్ కుమార్తె కవిత, అల్లుడి ఫోన్ కూడా ట్యాప్ చేశారు" అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

నా దగ్గర ఉన్న రిపోర్ట్ ఇచ్చాను. సిట్ అధికారులు చెప్పిన విషయాలను విని షాక్‌కు గురయ్యా.. పార్టీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో పార్టీ కార్యాచరణను ముందుగానే సమాచారం తెలుసుకుని భగ్నం చేసేవారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఎవరు కూడా నార్మల్ కాల్ మాట్లాడుకోలేదు. వాట్సాప్ కాల్, సిగ్నల్ ద్వారానే మాట్లాడుకునే వారు. మావోయిస్టుల లిస్ట్‌లో మా పేర్లు పెట్టి మా ఫోన్లు ట్యాప్ చేశారు. వేలాది ఫోన్లు ట్యాప్ చేశారు. అక్కడ లిస్ట్ అంతా ఉంది..

ఎస్ఐబీను సొంత అవసరాలకు కేటీఆర్ వాడుకున్నారు. కేసీఆర్ దగ్గర పనిచేసిన మంత్రుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. సినిమా వాళ్లు, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. గ్రూప్-వన్ పేపర్ లీకేజీ ఆందోళన సమయంలో పోలీసులు ముందుగానే మా ఇంటికి పోలీసులు వచ్చారు. గ్రూప్-వన్ లీకేజీ కేసు విచారిస్తున్న జడ్జి ఫోన్ కూడా ట్యాప్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ చేసిన అధికారులు ఫాల్తు గాళ్ళు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వారిని కాపాడే ప్రయత్నం చేస్తుంది. వ్యాపార లావాదేవీలు చేసిన పెద్ద వ్యాపారుల ఫోన్‌లు కూడా ట్యాప్ చేశారు. ఖమ్మం ఎంపీ అభ్యర్థి దగ్గర పట్టుకున్న రూ.7 కోట్లు ఎక్కడ?. రూ.20 కోట్లు పట్టుకున్న దగ్గర రెండు కోట్లు మాత్రమే చూపించారు. రేవంత్



రెడ్డి ఎందుకు ఈడీకి లేఖ రాయడం లేదు. సిట్ అధికారులు నిజాయితీ గల వారు. సిట్ అధికారుల మీద అనుమానం లేదు కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద అనుమానం ఉంది. కేసీఆర్, రేవంత్ ఇద్దరు ఒక్కటే.

**ఫోన్ ట్యాపింగ్ కేసు నిందితులను రేవంత్ ప్రభుత్వం కాపాడే ప్రయత్నం చేస్తోంది**

ముఖ్యమంత్రి ఫోన్‌ను గతంలో ట్యాప్ చేశారు కదా... ఆయనను పిలిచి విచారణ చేస్తారా?. ఒక్కో కేసుకు ఢిల్లీలో ముతాలు అప్పగిస్తున్నారు. డ్రగ్స్, కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ ఇలా ప్రతీ కేసుకు ఢిల్లీ కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంగా మారింది. కేసీఆర్‌కి రేవంత్ రెడ్డి క్లీన్ చిట్ ఇచ్చారు. కేసీఆర్‌కు సీఎం రేవంత్ క్లీన్ చిట్ ఇవ్వడానికి ఎవరిచ్చారు అధికారం?. ఫోన్ ట్యాపింగ్‌పై పోలీసులు క్లీన్ చిట్ ఇవ్వాలి.. సీఎం ఎలా ఇస్తారు?. ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి ఇవ్వడానికి అభ్యంతరం ఏంటి?. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు కేవలం తెలంగాణలోనే ఉన్నాయి. సిట్ విచారణ మీద నమ్మకం లేదు" అని బండి సంజయ్ అన్నారు.

# బీజేపీ కోర్టులోకి బంతి?

-మొదటిపేజీ తరువాయి

కూడా ఆక్షేపించింది. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తదితర మంత్రుల సమక్షంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నివేదికలోని ముఖ్యమైన అంశాల సారాంశాన్ని ఒక ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కేసీఆర్ తన పార్టీ నేతల సమావేశంలో ఒక వ్యాఖ్య చేస్తూ అది కాంగ్రెస్ కమిషన్ అని ఆరోపించారు. ఈ నివేదిక పేరుతో కొన్ని అరెస్టులు కూడా జరగవచ్చని ఆయన అంచనా వేశారు. తదుపరి హరీష్ రావు బీఆర్ఎస్ పక్షాన మరో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అందులో కమిషన్ చేసిన అబ్జర్వేషన్స్‌ను తప్పుపట్టారు. హరీష్ అలా చేయడం న్యాయ వ్యవస్థను కించపరచడమేనని ఉత్తమ్ వ్యాఖ్యానించారు. ఈ వాద ప్రతివాదాలలో ఎవరిది తప్పు, ఎవరిది ఒప్పు అన్నదానిపై ఇప్పటికిప్పుడే ఒక అభిప్రాయానికి రాలేము.

ఈ సందర్భంలో గతంలో ఆయా ప్రభుత్వాలపై వేసిన కమిషన్‌లతో ఎవరికి ఇబ్బంది కలగలేదనే చెప్పాలి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారెవ్వరూ ఈ తరహా కేసులు ఎదుర్కోలేదు. చలన చిత్రాభివృద్ధి సంస్థ అవకతవకలకు సంబంధించి జరిగిన కమిషన్ విచారణకు ఆనాటి మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర రెడ్డి హాజరయ్యారు. కమిషన్ నివేదికలో ఆయనను తప్పు పట్టలేదు. ఒక భూ సేకరణ స్కాంలో విచారణ జరుగుతున్న సమయంలోనే ఇంకో మాజీ సీఎం స్టే పొందారు. విభజన తర్వాత ఏపీలో రాజమండ్రి పుష్కరాల తొక్కిసలాటలో 29 మంది మరణించిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబే విచారణ సంఘాన్ని నియమించుకున్నారు. అందులో ఆయనను కమిషన్ ఆక్షేపించలేదు. ఇప్పుడు కేసీఆర్ ఈ విచారణ సంఘం నివేదికను ఎలా ఎదుర్కొంటారన్నది ఆసక్తికరం. రేవంత్ ప్రభుత్వం ఆయనపై కేసు పెడుతుందా? అరెస్టు చేస్తారా?.

ఏపీలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం స్కాంలపై దర్యాప్తు జరిపించి అంతకుముందు సీఎంగా పనిచేసిన చంద్రబాబు నాయుడుపై కేసులు పెట్టింది. కొన్ని కేసుల్లో ఆయన బెయిల్ తెచ్చుకోగా, ఒక కేసులో అరెస్టు అయ్యారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ఏ విధంగా ముందుకు వెళుతుందో అప్పుడే చెప్పలేం. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక కేసులో రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లవలసి వచ్చింది. ఆ అనుభవం రీత్యా కేసీఆర్‌ను కూడా అరెస్టు చేస్తారా అన్న చర్చ ఉన్నప్పటికీ తాము కక్ష రాజకీయాలు చేయబోమని అంటున్నారు. పైగా కేసీఆర్‌కు ఫాం హౌసే ఒక జైలు అని, వేరే జైలు ఎందుకు అని వ్యాఖ్యానించి అరెస్టు జరగక పోవచ్చన్న సంకేతం ఇచ్చారు. ఇది ఒక్క కేసీఆర్‌కే వర్తిస్తుందా? హరీష్ రావు, ఇతర అధికారులకు కూడా వర్తిస్తుందా అన్నది చెప్పలేం. మేడిగడ్డ బ్యారేజీ పగుళ్లు ఇచ్చి కుంగిన ఘటన కేసీఆర్, హరీష్‌రావులకు, బీఆర్ఎస్‌కు అప్రతిష్ట తెచ్చిందన్నది వాస్తవం. అదే సమయంలో కేసీఆర్ లక్ష్య శుద్ధితోనే కాళేశ్వరం ప్రాజెక్టును సంకల్పించారని చెప్పాలి. కాకపోతే నిర్మాణం వేగంగా చేయాలన్న తొందరపాటులో ఆయన తీసుకున్న నిర్ణయాలు సమస్యలకు దారి తీసి ఉండవచ్చునని అనిపిస్తుంది. కమిషన్ పరిశీలనల్లో ముఖ్యమైనవి కొన్ని ఉన్నాయి. కాళేశ్వరం నిర్మాణంపై ప్రభుత్వ స్థాయిలో కాకుండా, కేసీఆర్ ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారన్నది ఒకటి. మంత్రివర్గం నుంచి పాలనాపరమైన అనుమతులు తీసుకోలేదన్నది ఇంకో పరిశీలన. తుమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేదని చెప్పి, బరాజ్‌ను మేడిగడ్డకు మార్చడంలో నిజాయితీ కొరవడిందన్నది మరో వ్యాఖ్య. మేడిగడ్డ వద్ద నిర్మాణానికి రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ వ్యతిరేకత తెలిపినా ప్రభుత్వం పట్టించుకోలేదు. కొందరు కాంట్రాక్టర్లకు లబ్ది చేకూర్చే యత్నం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ తప్పుడు డిజైన్లు ఇచ్చిందన్నది వేరొక ఆరోపణ. అధిక వడ్డీకి రూ.84 వేల కోట్ల అప్పు చేయడాన్ని కూడా తప్పు పట్టారు. ఈ విషయాలను ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. శాసనసభలో చర్చించిన తర్వాతే తదుపరి చర్యలు చేపడతామని రేవంత్ రెడ్డి చెప్పారు.

ఘోష్ కమిషన్ నివేదికను ఆధారం చేసుకుని బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ దాడి పెంచింది. అయితే, వెంటనే ఏం చేయాలన్న దానిపై ఒక నిర్ణయానికి రాలేకపోయింది. అసెంబ్లీలో ఎటూ ఈ నివేదికను పెడతారు. అందులో ఆయా పార్టీల ఎమ్మెల్యేలు తమ వైఖరికి అనుగుణంగానే మాట్లాడుతారు తప్ప కొత్తగా చెప్పేది ఉంటుందా అన్నది సందేహం. అయినా అసెంబ్లీలో చర్చించడం మంచిదే. ఈ నివేదికలో కొంతమంది కీలక అధికారుల పాత్ర గురించి విస్మరించారన్న వాదన ఉంది. ప్రస్తుత సీఎస్‌గా ఉన్న రామకృష్ణారావు జోలికి కమిషన్ వెళ్లలేదని చెబుతున్నారు. బారేజ్‌ను మేడిగడ్డకు మార్చడం వల్ల ఆరు వేల కోట్ల నష్టం జరిగిందని కమిషన్ అభిప్రాయపడిందని కథనం. అయితే, కాళేశ్వరం ప్రాజెక్టుకు అయిన దాదాపు లక్ష కోట్ల వ్యయం వృథా అయినట్లే అన్నట్లు ముఖ్యమంత్రి మొదలు, మంత్రులు, కాంగ్రెస్ నేతలు ప్రచారం చేస్తుండడం విశేషం. ఈ ప్రాజెక్టులో మరో రెండు బారేజీలు, కాల్వలు, టన్నెల్స్ తవ్వకం, రిజర్వాయర్ల నిర్మాణం వంటివి కూడా ఉన్న విషయాన్ని ప్రజలలోకి వెళ్లకుండా జాగ్రత్త పడుతున్నారని అనిపిస్తుంది. స్థల ఎంపికపై నిపుణుల కమిటీ అభిప్రాయాలను ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదో కేసీఆర్ వివరించాల్సి ఉంటుంది. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ఎలా ముందుకు తీసుకువెళ్లనిచ్చిందన్న ప్రశ్న వస్తుంది. పైగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఈ ప్రాజెక్టుకు ప్రశంసించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్వయంగా ఈ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి హాజరై కేసీఆర్‌ను మెచ్చుకున్నారు. మరో పాయింట్ ఏమిటంటే ప్రస్తుతం కాంగ్రెస్ మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు అప్పట్లో కేసీఆర్ ప్రభుత్వంలో కూడా మంత్రిగా, కాళేశ్వరం సబ్ కమిటీలో సభ్యుడిగా కూడా ఉన్నారు. ఆయన ఆ రోజుల్లో ఈ ప్రాజెక్టును సమర్థించినట్లే కదా!. దానిపై ఏం చెబుతారు?. ప్రాణహిత-చేవెళ్లకు ప్రత్యామ్నాయంగా తీసుకువచ్చిన ఈ ప్రాజెక్టును రికార్డు సమయంలో నిర్మాణం చేసి ఘనత తెచ్చుకోవాలన్న క్రమంలో కేసీఆర్ ప్రభుత్వం కొన్ని తప్పులు కూడా చేసినట్లు అర్థం అవుతుంది. అయితే, అవి పెద్ద తప్పులా? కాదా? అన్నది పరిశీలించాలి. ఈ నేపథ్యంలోనే రేవంత్ ప్రభుత్వం ఆచితూచి వ్యవహరిస్తోంది.. అది కూడా మంచిదే. మామూలుగా అయితే ఈ నివేదిక ఆధారంగా కేసులు పెట్టి ఉండవచ్చు. కానీ, అలా చేయకుండా అసెంబ్లీలో చర్చిస్తామని చెబుతున్నారు. ఇక్కడ ఆసక్తికరమైన అంశం ఏమిటంటే ఈ ప్రాజెక్టుపై విచారణకు సీబీఐకి అప్పగించాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. ఇప్పుడు ప్రభుత్వం అలా చేస్తుందా? అన్నది ఒక ప్రశ్న. తద్వారా ఈ బాల్‌ను బీజేపీ కోర్టులో వేస్తుందా? అలా జరిగితే కాంగ్రెస్ చేతిలో ఒక ఆయుధం పోయినట్లు అవుతుంది. కనుక ఆ పని చేయకపోవచ్చు. ఇక్కడ మరో సంగతి చెప్పాలి. మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయి ఇంతకాలమైనా ప్రభుత్వం మరమ్మతులకు సరైన చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. దీనివల్ల ప్రాజెక్టు నిరర్థకంగా మారే ప్రమాదం ఉంటుంది. ఉన్న ప్రాజెక్టును వినియోగించుకుంటూనే ప్రభుత్వం తదుపరి చర్యలకు వెళ్లితే మంచిదే. ఇక మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వాదన కూడా సమర్థంగానే ఉందని చెప్పాలి. ఇది ఏకపక్ష నిర్ణయం కాదని, అసెంబ్లీలో కూడా చర్చ జరిగిందని ఆయన అంటున్నారు. కేబినెట్ ఆమోదం కూడా ఉందన్నది ఆయన వాదన. మొత్తం 665 పేజీల రిపోర్ట్ కాకుండా సంక్షిప్త నివేదికను బహిర్గతం చేస్తే సరిపోతుందా? అని ఆయన ప్రశ్నిస్తున్నారు. తుమ్మిడి హెట్టి వద్ద నీటి లభ్యత సరిపడా లేదని కేంద్ర జల సంఘమే చెప్పిందని హరీష్ రావు వివరిస్తున్నారు. మరి కమిషన్ తన నివేదికలో అందుకు విరుద్ధంగా ఎలా పెట్టిందో తెలియదు. అలాగే మంత్రివర్గ ఆమోదం ఉందన్న హరీష్ వాదనకు కేబినెట్ తీర్మానాలు చూపించాల్సి ఉంటుంది. అసెంబ్లీలో చర్చ జరిగిన మాట అయితే వాస్తవం. దానిని కమిషన్ పరిగణనలోకి తీసుకోలేదా అన్నది చూడాలి. ఎన్నికల ముందు చోటు చేసుకున్న ఈ ఉదంతం బీఆర్ఎస్‌కు నష్టం చేసింది. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలడం, పోలవరం దయాఫ్రం వాల్ కొట్టుకుపోయిన ప్రమాదం వంటి వాటిని ఈ సందర్భంగా హరీష్, కేటీఆర్ తదితరులు ప్రస్తావిస్తున్నారు. గుజరాత్‌లో ఒక వంతెన కూలిన ఘటనలో పెద్ద సంఖ్యలో ప్రజలు మరణించిన ఉదంతాన్ని కూడా ఉటంకిస్తున్నారు. ప్రమాదాలు జరిగితే దానిని ముఖ్యమంత్రికి అంటగడితే, ఇప్పుడు ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలిన ఘటనకు రేవంత్, ఉత్తమ్ కుమార్ బాధ్యత వహిస్తారా అని ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైతే మరీ తీవ్రమైన చర్య తీసుకుంటుందా అన్నది సందేహమే. రాజకీయంగా తమకు ప్రయోజనం అనుకుంటేనే అలా చేసే అవకాశం ఉంటుంది. కాకపోతే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవినీతి జరిగిందని కాంగ్రెస్ ప్రచారం చేస్తోంది. బీఆర్ఎస్ మాత్రం డిఫెన్స్ నుంచి అఫెన్స్ వెళ్లడానికి ప్రయత్నిస్తుంది. అందుకే కేసీఆర్ దీనిని కాంగ్రెస్ కమిషన్ నివేదిక అని ధ్వజమెత్తితే, కేటీఆర్ ఈ నివేదిక ఒక ట్రాష్ అని వ్యాఖ్యానించారు. హరీష్ రావు ఇది రాజకీయ కుట్రగా అభివర్ణిస్తున్నారు. రాజకీయ విమర్శలు, ప్రతి విమర్శలు ఎలా ఉన్నా.. ఏ మాత్రం అవకాశం ఉన్నా వెంటనే ఆ బారేజీకి రిపేర్లు చేయించి, నీటిని ప్రజలకు అందుబాటులోకి తేవడం ఉపయుక్తం అని చెప్పాలి.

# బీసీలపై ఒక్కసారి ప్రేమ...

**హైదరాబాద్ :** కుల రాజకీయాలు బాగా పెరిగిపోయాయి కాబట్టి ఓసీల్లో కూడా ఫలానా కులంవారి ఓట్లు ఎన్ని ఉన్నాయి, బీసీల్లో ఫలానా వర్గం వారి ఓట్లు ఎన్ని ఉన్నాయనే లెక్కలు బయటకు తీసిమరీ గెలుపు లెక్కలు వేసుకుంటారు నాయకులు. ఈ లెక్కలు ఎలా ఉన్నా.. దాదాపు అన్ని నియోజకవర్గాల్లో బీసీలకు మెజార్టీ ఓట్లు ఉంటాయి. గంపగుత్తగా బీసీ ఓట్లు కొల్లగొడితే చాలు ఆ అభ్యర్థి విజయం గ్యారెంటీ. కానీ అది అసాధ్యం అని అందరికీ తెలుసు. అందుకే ఒక్కోసారి ఒక్కో రకంగా బీసీలకు దగ్గరయ్యే ప్రయత్నం చేస్తుంటాయి రాజకీయ పార్టీలు. తెలంగాణలో బీసీ రాజకీయాలు.. తెలంగాణకు ఒక ఎస్సీని తొలి ముఖ్యమంత్రిగా చేస్తామని చెప్పి అప్పట్లో ఆ సామాజిక వర్గానికి మరింత దగ్గరయ్యారు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. కానీ పార్టీ అధికారంలోకి వచ్చాక కేసీఆర్ ఎన్ని పిల్లిమొగ్గలు వేశారో అందరికీ తెలుసు. ఇక అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు ఆ పార్టీ చేసింది శూన్యం అనే చెప్పాలి. కాంగ్రెస్ విషయానికొస్తే.. అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేపట్టి అతి పెద్ద సాహసం చేసింది కాంగ్రెస్. అంతే కాదు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు ఆమోదించి, కేంద్రానికి పంపించారు సీఎం రేవంత్ రెడ్డి. అక్కడితో కథ సుఖాంతం కాలేదు. ఆ రిజర్వేషన్లకు కేంద్రం మోకాలడ్డింది. దీంతో మళ్లీ గొడవ మొదలైంది. బీసీలకోసం పాటుపడేది మేమంటే మేమంటూ అన్ని పార్టీలూ చెప్పుకుంటున్నాయి. అదే సమయంలో బీసీలకు అన్యాయం చేస్తోంది మీరంటే మీరంటూ ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు నేతలు. కాంగ్రెస్ పాత్ర ఏంటి..? బీసీ రిజర్వేషన్ బిల్లుని అసెంబ్లీలో ఆమోదింపజేసి కేంద్రానికి పంపించింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆ రిజర్వేషన్ పై రాష్ట్రపతి ఆమోదముద్ర వేస్తే చట్టం చెల్లుబాటవుతుంది. కానీ రాష్ట్రపతి కేంద్రం అనుమతితోనే ఆ పనిచేయాలి, అంటే ఇక్కడ కేంద్రానికి బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచడం ఇష్టం లేదని చెప్పాలి. దీంతో కాంగ్రెస్ పోరుబాటకు సిద్ధమైంది. అవసరమైతే ఢిల్లీలో ధర్నాకు దిగుతామని హెచ్చరించారు సీఎం రేవంత్ రెడ్డి. ఈలోగా తెలంగాణలో స్థానిక ఎన్నికలు రాబోతుండటంతో తమ పార్టీ తరపున బీసీలకు 42శాతం సీట్లు కేటాయించడానికి ఆయన సిద్ధమవుతున్నారు. అదే జరిగితే, బీసీల ఓట్లు కాంగ్రెస్ వైపు మరలుతాయనడంలో సందేహం లేదు. బీజేపీ ఏమంటోంది? బీసీ బిల్లుని అడ్డుకుంటున్నారన్న అపవాదు బీజేపీపై ఉంది. అయితే తెలివిగా ఆ పార్టీ తప్పించుకోవాలని చూస్తోంది. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లు ప్రకారం 42 శాతంలో ముస్లింలకు 10శాతం రిజర్వేషన్లు కలిపే ఉన్నాయని, కేవలం బీసీలకు 32శాతం రిజర్వేషన్లు మాత్రమే అమలవుతాయని అంటున్నారు బీజేపీ నేతలు.

## నీటిపారుదల శాఖలో పదోన్నతులు, బదిలీలు

-మొదటిపేజీ తరువాయి

ఎస్ఎల్‌బీసీ పూర్తి కానందున ఎత్తిపోతలకు ఏటా రూ.750 కోట్లు ఖర్చవుతోంది. అత్యాధునిక సాంకేతికతతో ముందుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్జీఆర్ఐ సర్వేతో భూగర్భం కి.మీ దిగువ వరకు మ్యాపింగ్ చేయొచ్చు. కచ్చితమైన ప్రణాళిక కోసం లైడార్ సర్వే కూడా చేస్తాం. నాణ్యతలో రాజీపడకుండా మంత్రివర్గం ఆమోదించిన అంచనాతో ప్రాజెక్టు పనులు చేపట్టాలి"అని మంత్రి తెలిపారు. మరోవైపు ఎస్ఎల్‌బీసీ సొరంగానికి హెలికాప్టర్‌తో మాగ్నెటిక్ జియోఫిజికల్ సర్వేకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రూ.2.36 కోట్లతో నామినేషన్ పద్ధతిన ఎన్జీఆర్ఐకి పనులు అప్పగించింది.

## ఆ 665 పేజీల నివేదిక ఇవ్వండి

**హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై ప్రభుత్వానికి పీసీ ఘోష్ కమిషన్ అందించిన నివేదికను తమకు ఇవ్వాలని సీఎస్ రామకృష్ణారావుకు విజ్ఞప్తి చేశారు మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు. ఈ మేరకు నేడు(శుక్రవారం, ఆగస్టు 8వ తేదీ) సీఎస్‌తో సమావేశమయ్యారు హరీశ్. స్వల్ప సమయం పాట మాత్రమే సీఎస్‌తో భేటీ అయిన హరీశ్.. కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ ఏదైతే 665 పేజీల నివేదిక ఇచ్చిందో దాన్ని తమకు ఇవ్వాలని కోరారు. ఇదిలా ఉంచితే, కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.' ఊరు, పేరు మార్చి అంచనాలు మించి కట్టిన ప్రాజెక్టు కూలిందని, కాశేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వం పేర్కొంది దీనిలో భాగంగా ఆ నివేదికను అసెంబ్లీలో పెట్టకముందే పరిశీలించాలనే యోచనలో బీఆర్ఎస్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ముందుగా ఆ నివేదికను తీసుకుని అసలు కమిషన్ ఏం చెప్పింది అనే అంశాన్ని అధ్యయనం చేయాలని బీఆర్ఎస్ భావనగా ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టులో ఎటువంటి అవకతవకలు జరగలేదని చెబుతున్న బీఆర్ఎస్.. అది కాంగ్రెస్ కమిషన్ అంటూ కూడా విమర్శలు చేసిన సంగతి తెలిసిందే.

## నీట మునిగిన నగరం



-మొదటిపేజీ తరువాయి

అయితే వాన ముంచెత్తుతుందని వారు అనుకోలేదు. ప్రశాంతంగా చల్లగాలిలో ఇంటికి బయల్దేరారు. నాలుగు చినుకులు పడేలోపు ఇంటికి చేరుకుందామని కొందరు, అలాషికారుకు వెళ్లిన వాళ్లు మరికొందరు, ఇలా వివిధ కారణాలతో వెళ్లిన వాళ్లంతా టెన్షన్ పడేలా వాన దంచి కొట్టింది. ఈ రాత్రికి ఇంటికి చేరుకోగలమా అనేలా కమ్మేసింది. ఊపిరి తీసుకునే ఛాన్స్ కూడా అన్ని ప్రాంతాలను కుమ్మిపడేసింది. కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు నీట మునిగిపోయాయని సాధారణంగా చెప్పుకుంటారు. కానీ ఈసారి అన్ని ప్రాంతాలు నీట మునిగాయి. అపార్ట్‌మెంట్‌లలోకి నీరు వచ్చి చేరింది. ఆఫీసుల్లోకి నీరు వచ్చింది. లిఫ్టుల్లోకి కూడా వరద నీరు చేరింది. ఈ ప్రాంతం ఆ ప్రాంతం అని తేడా లేకుండా ఈ చివరి నుంచి ఆ చివరి వరకు ఎక్కడ చూసిన ముంపు సీన్లు కనిపిస్తున్నాయి. అపార్ట్మెంట్‌లలోకి వరద నీరు చేరడంతో కార్లు, ఇతర వాహనాలు నీట మునిగాయి. కొన్ని ప్రాంతాల్లో వాహనాలు కొట్టుకుపోయాయి. వ్యక్తులు కూడా కొట్టుకుపోయారు. బయటకు వెళ్లిన వాళ్లంతా అతి కష్టమ్మీద ఇంటికి చేరుకున్నారు. ఓలా ఉబర్‌లో వాహనాలు కూడా బుక్ కాలేదు. ఇంటికి చేరే దారి నడుచుకుంటూనే వర్షం లో తడుస్తూ చేరుకున్నారు. వర్షం ధారళంగా కురిసింది రెండు గంటలే కానీ దాని ప్రభావం మాత్రం రాత్రంతా ఉంది. ఆ తర్వాత కూడా వాన తెలిపిరి ఇవ్వలేదు. జల్లుల రూపంలో పడుతూనే ఉంది. నీరు నిలిచిపోయిన ప్రాంతాల్లో పర్యటించిన అధికారులు అక్కడి ప్రజలను వేరే ప్రాంతాలకు తరలించారు. వర్షాలు వదిలే వరకు ఎవరూ బయటకు రావద్దని సూచించారు. చాలా ప్రాంతాల్లో డ్రైనేజీలు ఉప్పొంగుతూ కనిపించాయి. ఇది కూడా వరద ఉప్పొంగడటానికి కారణమైంది. హైదరాబాద్‌లో మరోసారి కుండపోత వాన కురిసింది. సరిగ్గా సాయంత్రం వేళ భారీ వర్షం కుమ్మేయడంతో జనజీవనం అస్థవ్యస్తమైంది. తక్కువ సమయంలోనే ఎక్కువ వర్షపాతం నమోదు కావడంతో రోడ్లపై వరద పోటెత్తింది. పలు ప్రాంతాల్లో వరద నీరు చేరింది. పలు కాలనీల్లో లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి వరద నీరు చేరింది. ట్రాఫిక్ క్లియర్ చేసేందుకు జీహెచ్ఎంసీ, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా బృందాలు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. దాదాపు హైదరాబాద్‌లోని అన్ని ప్రాంతాలను వర్షం కుమ్మేసింది. హైదరాబాద్‌లో వర్షపాతం విషయానికి వస్తే.. సిటీలో శేరిలింగంపల్లి జోన్‌లో అత్యధిక వర్షపాతం నమోదైంది. ఇక్కడ 14.3 సెంటీమీటర్ల వర్షం కురిసింది. శ్రీనగర్ కాలనీ, ఖైరతాబాద్, సరూర్‌నగర్ ప్రాంతాల్లో 12 సెంటీమీటర్లకు పైగా వర్షం పడింది. ఉప్పల్, ఎల్బీనగర్, బంజారాహిల్స్ ప్రాంతాల్లో 11 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఇక అమీర్‌పేట్, గచ్చిబౌలి, జూబ్లీహిల్స్, నాగోల్, హయత్‌నగర్ ప్రాంతాల్లో 10 సెంటీమీటర్ల వర్షం కురిసిందని వాతావరణ అధికారులు చెబుతున్నారు.

## బీసీ రిజర్వేషన్ పై మాటల యుద్ధం

**హైదరాబాద్ :** బీసీ రిజర్వేషన్ల వ్యవహారం తెలంగాణలో పార్టీల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ముఖ్యంగా కాంగ్రెస్- బీజేపీ మధ్య సవాల్ ప్రతిసవాల్‌లు సాగుతున్నాయి. ఢిల్లీ కేంద్రంగా ధర్నా చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కాషాయ నేతలు మండిపడుతున్నారు. రాహుల్ ప్రధానమంత్రి కాలేదని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పదవి ఊడటం ఖాయమని అంటున్నారు. ఈ క్రమంలోనే కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ అమలు విషయంలో రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్ చేశారు. ముస్లింలకు ఇచ్చిన పది శాతం రిజర్వేషన్ తీసేసి బిల్లు పంపిస్తే ఆమోదింపజేసేందుకు తాను చొరవ తీసుకుంటానని అన్నారు. ఆ పని చేస్తే తానే రాష్ట్రపతి, ప్రధానమంత్రితో సమావేశమై వారిని ఒప్పిస్తానని అన్నారు. అసదుద్దీన్, అజారుద్దీన్, షబ్బీర్ అలీలు బీసీలు ఎలా అవుతారని వాళ్లను బీసీల్లో చేర్చడం ఏంటని ప్రశ్నించారు. ఈ విషయంలో రేవంత్ సర్కారు పునరాలోచించాలని సూచించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా ఇప్పుడు తప్పును బీజేపీ, కేంద్రంపై నెట్టేందుకు రేవంత్ సర్కారు ప్రయత్నిస్తోందని కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. అధికారంలోకి వచ్చిందేకు అమలు కాలని హామీలు ఇచ్చారని ఇప్పుడు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నాశనం చేశారని అంటున్నారు. వాటిని సరిగా చేయలేకపోయారని ఇప్పుడు బీసీ రిజర్వేషన్ విషయంలో అదే మోసం కంటిన్యూ చేస్తున్నారని అన్నారు. డిక్లరేషన్‌ల పేరుతో ఊదరగొట్టిన కాంగ్రెస్ ఇప్పుడు ఏ వర్గానికి న్యాయం చేయలేదని ఆరోపించారు. చేసిన మోసాలు అన్నింటికీ రాహుల్ గాంధీ, సోనియా గాంధీయే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్‌పై కాంగ్రెస్‌కు, రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఢిల్లీలో ధర్నా పెట్టి బీసీ రిజర్వేషన్‌పై మాట్లాడుకుండ గాంధీ కుటుంబం గొప్పలు, ప్రతిపక్షాలు, కేంద్రంపై విమర్శలు చేశారని అన్నారు. ఇలాంటి చిత్తశుద్ధి లేకుండా చేసే డ్రామాలు ప్రజలు గమనిస్తున్నారని అభిప్రాయపడ్డారు. బీసీ రిజర్వేషన్ అంశంలో కిషన్ రెడ్డి చేసిన కామెంట్స్‌పై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. తమ చిత్తశుద్ధిని ప్రజలకు అర్థమైందని అన్నారు. ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ చేసిన రేవంత్ రెడ్డి తమ కమిట్‌మెంట్ నిరూపించుకున్నామని తెలిపారు. ఢిల్లీ ధర్నాతో గట్టిగానే వాయిస్ వినిపించామన్నారు. ఇప్పుడు బంతి మోదీ కోర్టులో ఉందని వివరించారు. రాష్ట్రపతికి రాజకీయాలతో సంబంధం లేదని చెప్పిన రేవంత్ రెడ్డి.... రాష్ట్రపతి మోదీ చేతుల్లో ఉన్నారా అని బీజేపీ నేతలు చెప్పాలని సెటైర్లు వేశారు.

## సంపాదకీయం

# పుస్తక పఠనమే మధో వికాస సాధనం

పుస్తకం విజ్ఞాన భాండాగారం. పుస్తకం హస్తభూషనమే కాదు మస్తిష్క వికాస సాధనం. సరస్వతి కొలువైన దేవాలయం గ్రంధాలయమే. విజ్ఞాన సమపార్జనకు మూల సూత్రం పుస్తక పొఠనం. జ్ఞాన వితరణ మాధ్యమం పుస్తకమే. పుస్తకాన్ని నమ్మిన వాడు మహాజ్ఞాని అవుతాడు. పుస్తకాన్ని, గ్రంధాలయాన్ని వ్యతిరేకించిన వాడు అపర అజ్ఞాని. ఒక పుస్తకం వేల మెదళ్లను వెలిగించే జ్ఞానదీపం. పుస్తకాలు కొలువుదీరి సరస్వతీ నిలయాలు గ్రంథాలయం మాత్రమే. గ్రంధాలయ దర్శనంతో మనో విస్తృతి విస్తరిస్తుంది. పుస్తక పఠన ప్రాధాన్యాన్ని గుర్తించిన ప్రతి ఏట 09 ఆగష్టు నుంచి ప్రపంచవ్యాప్తంగా "జాతీయ పుస్తక ప్రియుల దినోత్సవం (నేషనల్ బుక్ లవర్స్ డే)"ను నిర్వహించుట ఆనవాయితీగా మారింది. జాతీయ పుస్తక ప్రియుల దినోత్సవం–2025 ఇతివృత్తంగా "మీ మార్గంలో చదవండి (రీడ్ యువర్ వే)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతుంది. డిజిటల్ అంతర్జాల వలలో విశ్వమే కుగ్రామం అయ్యింది. అరచేతిలో స్మార్ట్ వైకుంఠం తిష్ట వేసింది. గూగులమ్మ ఒడిలో పుస్తకాలు దాక్కుంటున్నాయి. బుక్ కల్చర్ మాయమై లుక్ కల్చర్ ప్రత్యక్షం అవుతున్నది. గ్రంధాలయాలు అనాధలు అయిపోతున్నాయి. పుస్తకాలు నిరాదరణతో చిన్నబోతున్నాయి. చందమామ కథలు, బాలమిత్ర చతురతలు అంతరించాయి. బొమ్మ ఒడికి దూరమై గూగులమ్మ పంచన చేరుతున్నారు యువత. పిల్లలతో పాటు పెద్దలు సహితం పుస్తకపఠనాన్ని త్యాగం చేసి చరవాణి/ల్యాప్‌టాప్/ట్యాబ్‌లతో స్నేహం చేస్తున్న విచిత్ర ఏఐ యుగం నడుస్తున్నది. విశ్వ మానవాళిని పుస్చక పఠనం వైపు ఆకర్షించడానికి, గ్రంధాలయాల ప్రాధాన్యాలను ఏకరువు పెట్టడానికి జాతీయ పుస్తక ప్రియుల దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించడం సముచితంగా ఉన్నది. ఈ దినోత్సవంలో భాగంగా పుస్తక ప్రియులను సన్మానించడం, పుస్తక పఠన ప్రయోజనాలు, రచయితలను గుర్తించడం, పుస్తక పఠనాన్ని నమ్మి ఉన్నత స్థితులకు ఎదిగిన మేధావులను సన్మానించుకోవడం, పుస్తక పఠనమే ప్రధాన అంశంగా విద్యాలయాల్లో పోటీలను నిర్వహించడం, పుస్తకాల విక్రయశాలల సందర్శన, పుస్తక ప్రదర్శనల నిర్వహణ, పుస్తకాలు కొని వ్యక్తిగత లైబ్రరీలను నెలకొల్పడం, పిల్లలచేత నీతి కథల పుస్తకాలను చదివించడం, పఠనాసక్తి కలిగిన యువతకు ప్రోత్సాహకాలు బహిష్కరించడం లాంటి పలు కార్యక్రమాలను ఈ దినోత్సవ వేదికగా నిర్వహించవచ్చు. ఒకసారి పుస్తక పఠన సాగర ఈతను ప్రారంభిస్తే, విషయ పరిజ్ఞాన తీరాలకు చేరుతూ విజేతలుగా నిలవడానికి ప్రయత్నించాలి. పాఠ్యాంశాలతో పాటు జనరల్ నాలెడ్జ్ పెంచగల ఇతర పుస్తకాలు, మ్యాగజీన్స్, పత్రికలు నిత్యం చదవడం అలవాటు చేసుకోవాలి. పుస్తకాన్ని చదివిన వారిని జ్ఞాన సరస్వతి దీవిస్తూ, ఉజ్వల భవిష్యత్తు, సమాజ గుర్తింపులను అందజేస్తుంది. పుస్క పఠన అభిరుచితో ఓపిక, జ్ఞాన సంపన్నత, ఏకాగ్రత, విద్యావంతులుగా ఎదగడం, మేధో వికాసం ఫలించడం సహజంగానే జరుగుతుంది. పుస్తక పఠనం మెదడుకు వ్యాయామంగా పని చేసి చురుకుగా మార్చుతుంది. పుస్తక ఫలవంతమైన ఓ ఉత్సవంగా వర్ధిల్లుతుంది. పఠనం భారం కాదు, పరమానంద భరితం. పుస్తకాలను ప్రేమించిన వారిని ప్రపంచం అక్కున చేర్చుకుంటుంది. పుసేతక పఠనాన్ని బాల్యం నుంచే అలవాటు చేయాలని తల్లితండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించాలి. కత్తిని పదును చేయడానికి ఆకురాయి కావాలి. మెదడు చురుకుదనం పెంచడానికి పుస్తక పఠనం తోడవ్వాలి. పుస్తక పఠనంతో విషయ పరిజ్ఞానం, పారిభాషిక పదకోశం, ఆత్మవిశ్వాసం, లోకజ్ఞానం, శాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్య వికాసనం, జనరల్ నాలెడ్జ్, ఆకర్షనీయ వేతనం, సమాజంలో ఉన్నత స్థానం, కుటుంబ సంక్షేమం, వ్యక్తిత్వ అభివృద్ధి, పేరు ప్రఖ్యాతులు అప్రయత్నంగా, సులభంగా పెరుగుతాయి.నేటి ఆధునిక యువత గ్రంధాలయ దర్శనం చేస్తూ పుస్తకాల పఠన ప్రపంచంలో మునిగి, జ్ఞాన సాగరం ఈది, ఎవరెస్టు శిఖరమంత ఎదిగి, రేపటి విజ్ఞాన వివేకవంతుల సమాజ స్థాపనకు బాటలు వేసి భవిష్యత్తుకు బాధ్యత కలిగిన విజ్ఞానవంతులను దేశానికి అందజేద్దాం, పుస్తకాన్ని నిత్య నేస్తంగా అక్కున చేర్చుకుందాం.

# దేశాన్ని ఊపేసిన నినాదం




భారత దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రధాన ఘట్టం, అనాడు దేశాన్ని ఊపేసిన నినాద మైన ఇండియా' (భారత్ ను వీడిపోండి' అనే నినాదాన్ని సూచించింది నాటి ముంబై మేయర్ మెహరల్లీ. సోషలిస్టు నాయకుడైన ఆయన దేశ స్వాతంత్ర్యోద్యమంలో ఎనిమిది సార్లు జైలుకెళ్లారు. ఉద్యమం నాటికి ముంబై మేయర్‌గా పనిచేస్తున్న 39 ఏళ్ల యూసుఫ్ మెహరల్లీ. మేయర్ పదవికి ఎన్నికైన తొలి సోషలిస్ట్ మెహరల్లీ. ఆయన స్వాతంత్ర్యోద్యమానికి ఊపునిచ్చిన 'క్విట్ ఇండియా' అనే పదం ఎలా పుట్టుకొచ్చిందో కే. గోపాలస్వామి రాసిన 'గాంధీ అండ్ బాంబే' పుస్తకంలో వివరించారు. దేశ స్వాతంత్ర్యోద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు వ్యూహ రచన చేస్తున్న మహాత్మాగాంధీ తన సహచరులతో ముంబైలో సమావేశమైనప్పుడు స్వాతంత్ర్య పోరాటానికి పనికి వచ్చే మంచి నినాదాలను సూచించాల్సిందిగా వారిని కోరారు. అందుకు 'గెటవుట్' అని ఎవరో సూచించారు. అదంత మర్యాదగ లేదని గాంధీ తిరస్కరించారు. 'రిట్రీట్ ఆర్ విత్ డ్రా' అన్న పదాన్ని రాజగోపాలచారి సూచించారు. అక్కడే ఉన్న యూసుఫ్ మెహరల్లీ 'క్విట్ ఇండియా' పదాన్ని సూచించారు. బాగుందని గాంధీజీ మెచ్చుకున్న వెంటనే ఆ పదాన్ని ఆమోదించారు. 1942 ఆగస్టు 8న ముంబయిలోని గొవాలియా బ్యాంక్ మైదానంలో జరిగిన సభలో ఆయన ఈ నినాదాన్ని ఇచ్చారు. 'క్విట్ ఇండియా' నినాదం భారత స్వాతంత్ర్య సమరాన్ని కొత్తపుంతలు తొక్కించింది. గాంధీజీ పిలుపు మేరకు ఆగస్టు 9 నుంచి 'క్విట్ ఇండియా' ఉద్యమం దేశవ్యాప్తంగా ఆరంభమైంది.గాంధీజీ దక్షిణాఫ్రికా నుండి భారత్ వచ్చాక దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య ఉద్యమం పలు రూపాల్లో విస్తరించింది. స్వపరిపాలన హెూదా ఇవ్వకుంటే సత్యాగ్రహం ఉధృతం చేస్తామన్న తీర్మానాలు, రాజకీయ అసంతృప్తి, లాహెూర్లో జరిగిన చారిత్రాత్మక సమావేశంలో సంపూర్ణ స్వతంత్ర సాధన పిలుపునకు క్రమానుగత హేతువులయ్యాయి. 1930 జనవరి 26న దేశం మొత్తం 'సంపూర్ణ స్వాతంత్ర్య దినంగా పాటించాలని నిర్ణయం జరిగింది. అనంతర పరిణామాలతో దశాబ్దకాలం పాటు కొనసాగిన వివిధ ఆందోళనలు సత్యాగ్రహాలు, నిరసనలు, బాంబు దాడులు, విధ్వంసం క్రమంలో– 'క్విట్ ఇండియా' (భారత్ ను వీడిపోండి' అనే నినాదాన్ని గాంధీజీ ఇచ్చారు. క్విట్ ఇండియా' నినాదాన్ని సూచించింది. క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రకటించడానికి ఒక నెలకు ముందుగానే 1942 జూలై 14వ తేదీ నుంచి అఖిల భారత కాంగ్రెస్ సమావేశం పూర్తి స్వాతంత్ర్యం లభించాలని తీర్మానం చేసింది. 1942 ఆగస్టు ఎనిమిదో తేదీ ముంబైలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ క్విట్ ఇండియా ఉద్యమాన్ని చేపట్టాలని తీర్మానించింది. 1942 ఆగస్టు 8 న, బొంబాయిలో గోవాలియా ట్యాంక్ మైదానంలో చేసిన క్విట్ ఇండియా ప్రసంగంలో గాంధీ "డూ ఆర్ డై" కి పిలుపునిచ్చాడు. గాంధీ ప్రసంగించిన గంటల్లోనే భారత జాతీయ కాంగ్రెస్ నాయకత్వం మొత్తాన్నీ విచారణనేది లేకుండా జైల్లో వేసింది. వీళ్ళలో చాలా మంది జైలులోనే, ప్రజలతో సంబంధం లేకుండా గడిపారు. ఆల్ ఇండియా ముస్లిం లీగ్, రాచరిక సంస్థానాలు, ఇండియన్ ఇంపీరియల్ పోలీస్, బ్రిటిషు ఇండియన్ ఆర్మీ, హిందూ మహాసభ, ఇండియన్ సివిల్ సర్వీస్, వైస్రాయ్ కౌన్సిల్ (ఇందులో ఎక్కువ మంది భారతీయులు ఉన్నారు) లు బ్రిటిషు వారికి మద్దతుగా నిలిచాయి. ఉద్యమంలో పాల్గొన్న గాంధీ, పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ వంటి పలువురు నాయకులను బ్రిటిష్ పోలీసులు అరెస్ట్ చేసి అహమ్మద్ నగర్‌లోని పోర్ట్ కారాగారంలో బంధించారు. ఆగస్టు తొమ్మిదో తేదీ ఉదయం ముంబై బహిరంగ సమావేశానికి మూడు లక్షల మంది ప్రజలు హాజరయ్యారు. అయితే ఈ ఉద్యమాన్ని ముందుండి నడిపించే నేతలు లేకపోవడంతో, యువ వీరవనిత అరుణా ఆసఫ్ అలీ ఈ కాంగ్రెస్ బహిరంగ సభకు నాయకత్వం వహించి, జెండా ఆవిష్కరణ గావించారు. 1942 ఆగస్టు 9 నుండి 1942 సెప్టెంబరు 21 వరకు, క్విట్ ఇండియా ఉద్యమంలో స్థానిక నిర్ణయాల మేరకు 550 పోస్టాఫీసులు, 250 రైల్వే స్టేషన్లపై దాడి చేసారు. అనేక రైలు మార్గాలను దెబ్బతీసారు. 70 పోలీస్ స్టేషన్లను ధ్వంసం చేసారు. 85 ఇతర ప్రభుత్వ భవనాలను తగలబెట్టడమో, ధ్వంసం చెయ్యడమో చేసారు. టెలిగ్రాఫ్ వైర్లు కత్తిరించిన సందర్భాలు సుమారు 2,500 ఉన్నాయి. బీహార్‌లో అత్యధిక స్థాయిలో హింస జరిగింది. శాంతి భద్రతలను పునరుద్ధరించడానికి భారత ప్రభుత్వం 57 బెటాలియన్ బ్రిటిషు దళాలను మోహరించింది. ఇలాంటి సంఘటనలకు ఆందోళన చెందిన బ్రిటిషు వారు వెంటనే స్పందించి గాంధీని, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (జాతీయ నాయకత్వం) సభ్యులందరినీ జైలులో పెట్టగా, ఆ తరువాత కాంగ్రెస్ పార్టీని బ్రిటిషు ప్రభుత్వం నిషేధించింది. గాంధీ అహింసాయుత సిద్ధాంతాలకు వ్యతిరేకంగా 1943 వ సంవత్సరానికి క్విట్–ఇండియా ఉద్యమం నీరసించింది. అయితే క్విట్ ఇండియా ఉద్యమం యొక్క స్వర్ణోత్సవానికి గుర్తుగా 1992 లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 1 రూపాయి స్మారక నాణెం జారీ చేసింది. ఏదిఏమైనప్పటికీ కోట్లాది ప్రజలు, చరిత్రలో అపూర్వమైన విధంగా, ఒక త్రాటిపై నిలచి, ఏకకంఠంతో స్వాతంత్ర్యమే ఏకైక లక్ష్యమని ప్రకటించడమే స్వాతంత్ర్య సాధనకు ముఖ్యకారణమని విస్మరించరాదు.

# ఆదివాసీ తెగల హక్కులు కాపాడలేమా !



ఆధునిక జనజీవన స్రవంతికి బహు దూరంగా అడవుల్లో నివాసం ఉంటున్న ప్రజలను ఆదివాసులు లేదా స్వదేశీ తెగలు అని పిలుస్తారు. భారత రాజ్యాంగంలోని షెడ్యూల్ ప్రకారం దేశవ్యాప్తంగా 705 ఆదివాసీ తెగలు ఉన్నట్లు అధికారికంగా గుర్తించి వారిని షెడ్యూల్డ్ తెగల లేదా ఎస్‌టీ వర్గంగా తెలియజేశారు. వీటికి తోడుగా అనేక గుర్తింపు కొరవడిన జాతులను కూడా ఎస్టీ జాబితాలో చేర్చారు. భారతదేశంలో దాదాపు 104 మిలియన్ల స్వదేశీ ప్రజలు లేదా గిరిజన ఆదివాసీలు ఉన్నారని, దేశ జనాభాలో వీరి సంఖ్య 9 శాతం ఉందని అంచనా వేశారు. మన దేశంలో ఈశాన్య రాష్ట్రాలు, రాజస్థాన్ నుంచి పశ్చిమ బెంగాల్ వరకు విస్తరించి అధిక సంఖ్యలో జీవిస్తున్నారు. ఇలాంటి స్వదేశీ తెగలు నేటికీ డిజిటల్ వెలుగులకు దూరంగా దుర్భర బతుకులను గడుతుపున్నారు. వీరికి విద్య, క్రీడలు, ఆరోగ్యం, సంస్కృతులు, హక్కులు, జీవనశైలి, పర్యావరణం, ఆర్థికాభివృద్ధి, సామాజిక చేతన లాంటివి అందించాల్సిన బాధ్యత మన ప్రభుత్వాలదని తెలుసుకోవాలి. ఆదివాసీల భాషలు, మత విశ్వాసాలు, పండుగలు, ఆహార అలవాట్లు, నృత్యాలు, సంగీతం, పితృస్వామ్య రీతులు లాంటి విలక్షణతలే మన దేశ అపురూప ఆస్తులుగా కాపాడుకోవలసిన అవసరం ఏర్పడింది. ప్రపంచ ఆదివాసీల్లో 70 శాతం వరకు ఆసియా, పసిఫిక్ ప్రాంతాల్లో, 16.3 శాతం ఆఫ్రికాలో, 11.5 శాతం లాటిన్ అమెరికా/కరేబియన్ ప్రాంతాల్లో, 1.6 శాతం ఉత్తర అమెరికాలో, 0.1 శాతం యూరప్‌లో ఉన్నారని గణాంకాలు తెలుపుతున్నారు. 1994లో ఐరాస ఏకగ్రీవ తీర్మానం ప్రకారం ప్రతి ఏట 09 ఆగష్టు రోజున ఐరాస సభ్య దేశాలు "ప్రపంచ ఆదివాసీ/స్వదేశీ తెగల అంతర్జాతీయ దినం(ఇంటర్నేషనల్ డే ఆఫ్ ది వరల్డ్స్ ఇండిజీనస్ పీపుల్)" పాటించడం కొనసాగుతున్నది. ఆదివాసీ దినం – 2025 ఇతివృత్తంగా "స్వదేశీ జాతులు– ఏఐ : హక్కుల రక్షణ, భవిష్యత్తు నిర్మాణం" అనబడే అంశాన్ని తీసుకున్నారు. ఆదివాసీ జనుల హక్కులను కాపాడడం, వారి ఆర్థికాభివృద్ధికి బాటలు వేయడం, వారి జీవితాల్లో డిజిటల్ వెలుగులు చూడడం లాంటి లక్ష్యాలను సుసాధ్యం చేయడానికి ఈ వేదికలను ఉపయోగిస్తారు. స్వదేశీ లేదా ఆదివాసీ తెగల మానవ హక్కులు, భాష, యాస, ఆచారాలు, కళలు, జీవనశైలి, సంస్కృతులను కాపాడడానికి సంబంధించిన అంశాలను ఈ వేదికగా చర్చిస్తారు. వీటిని దృష్టిలో పెట్టుకొని ఐరాస 1995 – 2004, 2005 – 14 దశాబ్దాలను "అంతర్జాతీయ ఆదివాసీ తెగల దశాబ్దాలు"గా ప్రకటించడం జరిగింది. ఇదే క్రమంలో 2019 ఏడాదిని "అంతర్జాతీయ స్వదేశీ తెగల సంవత్సరం"గా కూడా ప్రకటించిన విషయం మనకు తెలుసు. ప్రపంచవ్యాప్తంగా 90 దేశాల్లో 370 మిలియన్ల ఆదివాసీలు లేదా స్వదేశీ జాతి జనులు ఉన్నట్లు అధ్యయనాలను స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచ ఆదివాసీ ప్రజల్లో దాదాపు 15 శాతం వరకు కడు పేదరికంలో ఉన్నట్లు తెలుస్తున్నది. విశ్వవ్యాప్తంగా 5,000 వరకు ఆదివాసీ తెగలు, 7,000ల వరకు భాషలు ఉన్నప్పటికీ వీరు మాట్లాడే అనేక భాషలు అంతరించే ప్రమాదంలో ఉన్నాయి. కేవలం అమెజాన్ నదీ పరివాహక ప్రాంతంలో 400 వరకు ఆదివాసీ తెగలు ఉన్నట్లు, స్వదేశీ జాతుల అదుపులో దాదాపు 22 శాతం భూమి ఉన్నట్లు, వీరిలో 80 శాతం వరకు జీవ–సాంస్కృతిక వైవిధ్యం ఉన్నట్లు గమనించారు. ధరణిపై తాము జీవిస్తున్నామని అమాయకంగా అభిప్రాయపడే ఆదివాసులు ఒక వైపు ధరణి తమదే అంటూ విర్రవీగే ఆధునిక డిజిటల్ నరుడు మరో వైపు ఉండడం గమనిస్తున్నాం. భారత దేశానికి చెందిన అతి పెద్ద స్వదేశీ ఆదివాసీ తెగగా 12 మిలియన్ల జనాభాతో 'గుండు' తెగను (ఎంపీ, కర్నాటక, ఆంధ్ర, తెలంగాణ, ఒడిసా) పలు రాష్ట్రాల్లో గుర్తించారు. వీరు గుడిసెల్లో అతి సాధారణ జీవితాలను గడుపుతారు. మట్టి పాత్రలు, విలక్షణ జీవనశైలి, పలు భాషలు, సంస్కృతులను కలిగి ఉంటారు. వీరు కేశ్లాపూర్ జాతరను ఘనంగా నిర్వహించుతుంటారు. ఎంపీ, గుజరాత్, మహారాష్ట్ర, త్రిపుర ప్రాంతాల్లో 'భీల్ ఆదివాసీ తెగ"కనిపిస్తుంది. ఇతర రాష్ట్రాల్లో సంథల్ ఆదివాసీ, గ్రేట్ అండమాన్, ఖాసీ, గరో, అంగామీ, ముండా, భూటియా, చెంచులు, కొడవ, టోటో , త్రులాస్, నైషీ, బోడో, వర్లీ, టోడా, కురుంబన్, సోలిగా, సిద్ధీస్ లాంటి అనేక ప్రధాన తెగలు ఉన్నాయి. ఆధునికత వైపుకు అడుగిడుతున్న ప్రపంచ దేశాలు తమ తమ ప్రాంతాల ఆదివాసీ తెగలు, స్వదేశీ జాతులకు గొడుగులు పడుతూ, వారి సమగ్రాభివృద్ధికి బాటలు వేయాలి. ఆదివాసీల అందమైన ఆచార సాంప్రదాయాలను కాపాడుతూ, రేపటి అభివృద్ధిలో వారి భాగస్వామ్యాన్ని కోరుకుందాం. పేదరికం లేని అటవీ జాతులను నిర్మిద్దాం.

# అధిక సుంకాలతో వృద్ధికి దెబ్బ!



భారత ఉత్పత్తులపై అమెరికా ప్రకటించిన అధిక సుంకాలు మన ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపనున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు అన్నారు. యుఎస్ సుంకాలతో భారత ఆర్థిక వ్యవస్థ తన వృద్ధి రేటులో 50 బేసిస్ పాయింట్ల (0.5 శాతం) తగ్గుదలను చవి చూడనుందన్నారు. అయితే.. భారత్ ఈ తగ్గుదలను ఒక సంవత్సరం వరకు మాత్రమే తట్టుకోగల సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. ఇది ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలం కొనసాగితే ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని ఫైనాన్సియల్ ఎక్స్‌ప్రెస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సుబ్బారావు అన్నారు. "భారత ఆర్థిక వ్యవస్థ బలమైన పునాదులపై ఉంది. 50 బేసిస్ పాయింట్ల వృద్ధి తగ్గుదలను ఒక సంవత్సరం పాటు తట్టుకోగలదు. కానీ అది ఎక్కువ కాలం కొనసాగితే ముఖ్యంగా ఎగుమతులు, ద్రవ్యోల్బణం, విదేశీ మారక ద్రవ్యం స్థిరత్వంపై ఒత్తిడి పెరుగుతుంది." అని సుబ్బారావు అన్నారు. ప్రస్తుతం భారత్ 7 శాతం మేర వృద్ధిని నమోదు చేస్తోందని సుబ్బారావు తెలిపారు. ట్రంప్ విధించిన అధిక సుంకాలు, అంతర్జాతీయ వాణిజ్య ఆందోళనలు, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, భౌగోళిక రాజకీయ అనిశ్చితులు భారత వృద్ధిని ప్రభావితం చేసే అవకాశం ఉందన్నారు. యుఎస్ అధిక సుంకాలు ఎగుమతి ఆదాయాన్ని తగ్గించి, ద్రవ్యోల్బణాన్ని పెంచే అవకాశం ఉందన్నారు. అయితే.. ఫార్మాస్యూటికల్స్, ఎలక్ట్రానిక్స్ వంటి రంగాలు ఈ టారిఫ్‌ల నుంచి మినహాయింపు ఉండటం.. భారత్‌కు కొంత ఊరటనిస్తుందన్నారు. ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి భారత్ కొత్త వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవాలని సూచించారు. దేశీయ తయారీని ప్రోత్సహించాలని, ఇతర ఇంధన మార్కెట్లను అన్వేషించాలని సుబ్బారావు సూచించారు. ఆసియా, ఆఫ్రికా, యూరోపియన్ దేశాలతో కొత్త వాణిజ్య ఒప్పందాలపై దృష్టి పెట్టాలన్నారు.

# కాంగ్రెస్ నాయకుడు జలీల్ కాంట్రాక్ట్ రద్దు చేయాలి





**ఎమ్మెల్యే వినోద్ అనుచరునికి కాంట్రాక్ట్..**
**ప్రహారీ గోడ నిర్మాణంలో అక్రమాలు..**
**నాసిరకంగా గోడ నిర్మాణం..**
**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి**

**బెల్లంపల్లి,ఆగస్టు08(సూర్యరేఖ)** పాఠశాల ప్రహారీ గోడ నిర్మాణంలో నాణ్యత లేకుండా నాసిరకంగా పనులు చేస్తున్న కాంగ్రెస్ నాయకుడు, కాంట్రాక్టర్ జలీల్ కాంట్రాక్ట్ రద్దు చేసి కొత్తగా టెండర్లు పిలవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,జడ్పిటిసి సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు.బిజెపి నెన్నెల మండల అధ్యక్షుడు శేఖర్,ఇతర నాయకులతో కలిసి కొత్తూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రహారీగోడ నిర్మాణం పనులను పరిశీలించారు.పాఠశాల విద్యార్థులకు సౌకర్యంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రహారీ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ నిధుల నుండి రూ.27 లక్షల మంజూరు చేసిందని అన్నారు.దీని నిర్మాణ పనులను అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు జలీల్ కు నిబంధనలకు విరుద్ధంగా నామినేటెడ్ పద్ధతిలో అప్పగించారని అన్నారు.ఈ పనులను టెండర్లు పిలిచి ఇవ్వాల్సి ఉండగా కాంగ్రెస్ నాయకులకు లబ్ది చేకూర్చడానికి నిబంధనలను తుంగలో తొక్కారని ఆగ్రహం వ్యక్తం చేశారు.పనుల్లో నాణ్యత లేకుండా నాసిరకంగా మట్టి కలిసి ఉన్న ఇసుక,నాసిరకం సిమెంట్,కంకర కలిపి పనులు చేస్తున్నారని తెలిపారు.బెల్లంపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే గడ్డం వినోద్ తన అనుచరులకు దోచి పెట్టడానికి ఇలాంటి నాసిరకం పనులు చేస్తున్నారని తెలిపారు. సంబంధిత అధికారులకు ఫోన్ చేస్తే మీరు మనిషిని పెట్టి చూడాలని బాధ్యత లేకుండా సమాధానం ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



నాసిరకం పనులు చేస్తున్న కాంట్రాక్టర్ జలీల్ కాంట్రాక్ట్ రద్దు చేయాలని, దేనిపై విచారణ జరపాలని ఏమాజి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి గోవర్ధన్ సీనియర్ నాయకులు అజ్మీరా శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షుడు శైలేందర్ సింగ్,కూనరప రాజన్న,గుండ్లపెల్లి రాజన్న మహేందర్ సాగర్ రత్నం అరుణ్,పెరుగు వెంకటేష్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అంధకారంలో వివిధ గ్రామాలు..



**కొల్చారం,ఆగస్టు08(సూర్యరేఖ)**అసలే వానకాలం..అంధకారంలో వివిధ గ్రామాలు.. వీధి దీపాలు లేక..మోరీలు శుభ్రం లేక..దోమల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.సర్పంచ్ కాలం ముగిసి చాలా రోజులు కావడంతో గ్రామాలలో పరిశుభ్రత సరిగా లేక దోమల బెడదకు పాముల భయానికి భయపడుతున్న సంఘటన కొల్చారం మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రు.గ్రామాలలో ఇప్పటి వరకు దోమల మందు పిచికారి చేసిన పాపాన పోలేదని,కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లడం లేదని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు గ్రామాల వైపు కన్నెత్తి చూడలేకపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాలలో వీధిలైట్లు మురికి కాలువలు శుభ్రం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పండగ వేల ఆర్టీసీ చార్జీల మోత..



**కామారెడ్డి,ఆగస్టు 08 (సూర్యరేఖ)** వరలక్ష్మీ వ్రతం రాఖీ పండుగ వేళ ఆర్టీసీ చార్జీలు పెంచింది. పండగల సీజన్లో టికెట్ల ధరలు పెంచేందుకు అనుమతి ఉందని ఆర్టీసీ అధి కారులు చెప్తున్నారు. హైదరాబాద్ నుండి కామారెడ్డికి ప్రయాణిస్తున్న కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన కాసర్ల బాలరాజ్ హైదరాబాద్ నుండి కామారెడ్డికి జూబ్లీ బస్టాండ్ లో కామారెడ్డి డిపో బస్సు ఎక్కారు. టికెట్ ఒక్కరికి రూ.230 అయితే రూ.300 వసూలు చేశారని ఆయన వాపోయారు.ఉదయం కామారెండ్డి నుండి హైదరాబాద్ కు వెళ్తే టికెట్ రూ.230 తీసుకున్నారని అదే సాయంత్రం హైదరాబాద్ నుండి కామారెడ్డికి వస్తుండగా రూ.300 రూపాయలు తీసుకున్నారని అన్నారు. ఆర్టీసీ అధికారులు ఇష్టానురీతంగా చార్జీలు పెంచితే సామాన్యుడు పరిస్థితి ఏంటని ఆయన ఆర్టీసీ అధికారులపై మండిపడ్డారు.

## యూరియా కొరత లేకుండా రైతులకు అందిస్తున్నాం

**జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్**



**నిజాంపేట,ఆగస్టు08(సూర్యరేఖ)** మండలో శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి దేవ కుమార్ నిజాంపేట కల్వకుంట,లో గల సొసైటీలను డీసీఎంస్ సందర్శించి ఫర్టిలైజర్ రికార్డ్స్ ను పరిశీలించారు.ప్రతి రోజు క్రయ విక్రయాలను ఆన్ లైన్ లో (పిఓఎస్ మెషిన్ లో)నమోదు చేయాలన్నారు.మండలంకు సరిపడా యూరియా ఎరువులను సరఫరా చేయడం జరుగుతుంది. రైతులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని ఇప్పటి వరకు నిజాంపేట మండలానికి 750 మెట్రిక్ టన్నుల యూరియాను అందించామని గత సంవత్సరంతో పోలిస్తే ముందస్తు వర్షాల దృష్టా ఈ సంవత్సరం 500 మెట్రిక్ టన్నులను అదనంగా మండలానికి కేటాయించమన్నారు. అలాగే నానో యూరియా నానో డిఏపిల వాడకంపై రైతులకు అవగాహన కల్పించమన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు రాజనారాయణ వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి సొసైటీసీఈఓలు శోభారాణి,గోపాల్ రెడ్డి,రైతులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి భక్తులకు పులిహార,పూలు ఫలాలు అందించిన బిజెపి నాయకురాలు న్యాయవాది నల్లుల సంగీత





**బెల్లంపల్లి,ఆగస్టు 08(సూర్యరేఖ)** వరలక్ష్మి వ్రతం సందర్భంగా బెల్లంపల్లి శివాలయంలో మోడీ క్యాంటీన్ ద్వారా భక్తులకు పులిహార పూలు ఫలాలు అందించడం జరిగింది.అనంతరం ఆమె మాట్లాడుతూ ..మోడీ క్యాంటీన్ అంటే ప్రజాసేవ కోసమే అని,బీదవారికి విద్యార్థులకు అన్ని వర్గాల ప్రజలకు అండదండలుగా ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం మొదలు పెట్టామని తెలిపారు. భారత దేశం మోడీ అభివృద్ధి చూసి ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూస్తున్నాయని ఆగొప్పతనం మోడీది అని,అందుకే మోడీ అంటే ప్రజల్లో అపార నమ్మకం అని ఈ సందర్భంగా వారు తెలిపారు. మోడీ క్యాంటీన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు ప్రజలకు అందిస్తామని ఆమె తెలిపారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుకు ఆహ్వాన పత్రిక అందజేసిన దేవర శ్రీనివాస్



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు08(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావును భారతీయ జనతా పార్టీ అనుబంధ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం కుమారుని వివాహ నిచ్చితార్థం పత్రిక అందజేసి రావలసిందిగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నగర మాజీ కార్యదర్శి అన్ను యాదవ్ సందేశ్ యాదవ్,వెంకటేష్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత పాటించాలి..

**మండల ప్రత్యేక అధికారి దేవకుమార్**



**నిజాంపేట,ఆగస్టు08(సూర్యరేఖ)** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిజాంపేట మండలం కల్వకుంట గ్రామంలో శుక్రవారం మండల ప్రత్యేక అధికారి దేవకుమార్ పారిశుద్ధ్య నిర్వహణ, అంగన్వాడీ సెంటర్,లను సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వర్షాలు పడుతున్న నేపథ్యంలో నిల్వ నీటిని తొలగించాలని,లేనిచో దోమలు వాటి సంతతిని పెంచుకొని మలేరియా డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలను చెత్తను ఎప్పటికప్పుడు తొలగిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు అందుతున్న విద్యా సౌకర్యాలను పరిశీలించారు.అదేవిధంగా గ్రామ నర్సరీని పరిశీలించి రైతులకు ఇంటి అవసరాల కోసం మొక్కలను అందజేసి వాటిని నాటే విధంగా అవగాహన కల్పించాలని,గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి డ్రైడే ను పకడ్బందీగా నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచలకులు రాజనారాయణ, వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి,కార్యదర్శి కవిత,అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో వరలక్ష్మీ వ్రతాలు.



**కామారెడ్డి,ఆగస్టు08(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వరలక్ష్మీ వ్రతాలు ఘనంగా నిర్వహించారు.వరాల తల్లి వరలక్ష్మి దేవి అనుగ్రహం కోసం మహిళలు శుక్రవారం సూర్యోదయానికి ముందుగానే నిద్రలేచి ఇల్లు వాకిలి శుభ్రం చేసి ముగ్గులు వేసి గుమ్మాలకు పసుపు కుంకుమ బొట్లు పెట్టి అలంకరించారు.అమ్మవారికి 11రకాల నైవేద్యాలను సమర్పించి ఆవుపాలతో చేసిన పరమాన్నం సమర్పించారు.శ్రీమహావిష్ణువు సతీమణి లక్ష్మీదేవి అష్టావతారాలలో వరలక్ష్మి ఒకరు వరాలు ఇచ్చే తల్లి వరలక్ష్మిగా భక్తులు కొలుస్తారు. వివాహమైన స్త్రీలు కుటుంబ శ్రేయస్సు కోసం వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తారు.ఈరోజు ఉపవాసం ఉండి భక్తితో అమ్మవారిని పూజిస్తారు.ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల అష్టైశ్వర్యాలు ఆయన సంపద భూమి శిక్షణ ప్రేమ కీర్తి శాంతి సంతోషం శక్తి వంటివి లభిస్తాయని భక్తులు విశ్వసిస్తారు.జిల్లా కేంద్రంలోని చండీ మంత్రాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఘనంగా వరలక్ష్మీ వ్రతం వేడుకలు..



**నిజాంపేట,ఆగస్టు08(సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా వరలక్ష్మీ వ్రతాలు ఘనంగా నిర్వహించారు.వరాల తల్లి వరలక్ష్మి దేవి అనుగ్రహం కోసం మహిళలు శుక్రవారం సూర్యోదయానికి ముందుగానే నిద్రలేచి ఇల్లు వాకిలి శుభ్రం చేసి ముగ్గులు వేసి గుమ్మాలకు పసుపు కుంకుమ బొట్లు పెట్టి అలంకరించారు.అమ్మవారికి 11 రకాల నైవేద్యాలను సమర్పించి ఆవుపాలతో చేసిన పరమాన్నం సమర్పించారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్వి నియోజకవర్గ ఇన్చార్జ్ బజార్ రంజిత్ గౌడ్,నివాసంలో ఆయన సతీమణి ప్రియాంక మహిళలకు పసుపు బొట్టును అందించారు.శ్రీమహావిష్ణువు సతీమణి లక్ష్మీదేవి అష్టావతారాలలో వరలక్ష్మి ఒకరు వరాలు ఇచ్చే తల్లి వరలక్ష్మిగా భక్తులు కొలుస్తారు. వివాహమైన స్త్రీలు కుటుంబ శ్రేయస్సు కోసం వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తారు. వరలక్ష్మి వ్రతం రోజుపసుపు బొట్టు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు విజయ లావణ్య, కవిత, లక్ష్మి,వర్ష,సుజిత,ఉన్నారు.

# సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి..**
**కార్మికులపై సవతి తల్లి ప్రేమను విడనాడాలి..**
**సింగరేణి ఐక్యగని కార్మిక సంఘం ఎస్ఐజికేఎస్ డిమాండ్**




**బెల్లంపల్లి,ఆగస్టు08(సూర్యరేఖ)** అఖిల భారత కార్మిక సంఘాల కేంద్రం ఏఐసీటియు సింగరేణి ఐక్యగని కార్మిక సంఘం ఎస్ఐజి కేఎస్ ల నాయకులు సబ్బని రాజేంద్రప్రసాద్,పసులేటి వెంకటేష్,ఆరేపల్లి రమేష్,ల ఆధ్వర్యంలో మందమరి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ దేవేందర్ ద్వారా డైరెక్టర్ కి సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ. రోజురోజు సింగరేణి కార్మికుల సమస్యలు పెరిగిపోతున్నాయని,ఇటు ప్రభుత్వం అటు యూనియన్ నాయకులు ఇచ్చిన హామీలు ఇంతవరకు నెరవేర్చలేదని,136 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణిలో కార్మికులు పక్కా ఇల్లు లేక బాధపడుతున్నారని ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారంగా సింగరేణి కార్మికులకు ఇంకా ఇళ్లను నిర్మించి ఇవ్వాలని చీకటి బొగ్గు గుహ లాంటి బావుల్లో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దిగుతూ సింగరేణి యాజమాన్యానికి లాభాల పంట పండిస్తూ దేశానికి వెలుగులు విరజిముతూ తమ శ్రమను సింగరేణికి ధారబోస్తున్న కార్మికుల పట్ల సవితి తల్లి ప్రేమ చూపిస్తూ ఇన్కమ్ టాక్స్ పేరుతో కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని ఆరోపించారు.వెంటనే ఇన్కమ్ టాక్స్ రద్దు చేయాలని,సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేసి కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.నూతన భూగర్భ గనులు ఏర్పాటు చేయాలని,రిటైర్డ్ కార్మికులకు పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా పెన్షన్లు పెంచాలని సింగరేణి కార్మికులకు పదవి విరమణ రోజే వారికి రావలసిన బెనిఫిట్స్ ను అందించాలని,రిటైర్మెంట్ కార్మికులకు అన్ లిమిటెడ్ కార్పొరేట్ వైద్య సేవలు అందించాలనీ కోరారు. అదేవిధంగా మొట్టమొదట ఇల్లందులో బొగ్గు పుడితే తర్వాత బెల్లంపల్లిలోనే పుట్టింది అంతటి ఘనమైన చరిత్ర కలిగిన బెల్లంపల్లిపై సింగరేణి యాజమాన్యం చిన్నచూపు చూపుతుంది ని మండిపడ్డారు.బెల్లంపల్లి నిరువీరం చేస్తూ ఇక్కడ ఉన్న జీఎం ఆఫీస్,స్టోర్ తదితర కార్యాల యాలను ఇతర ప్రాంతాలకు తరలించారని ఇప్పుడున్న ఏరియా ఆసుపత్రిని కూడా తరలిస్తారని ప్రజలు వాపోతున్నారు.ఈ ఆసుపత్రి ని తరలించకుండా బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రిలో సరైన వైద్యులను నియమించి నాణ్యమైన వైద్యం అందించాలని బెల్లంపల్లికి పూర్వ వైభవం తీసుకురావాలని సింగరేణి వారోత్సవాలను బెల్లంపల్లిలో జరపాలని డిమాండ్ చేశారు. కార్మికులకు క్రీడా పోటీలు చర్యలు తీసుకోవాలని,సింగరేణి క్రీడా మైదానాలను మెరుగుపరచాలని,బెల్లంపల్లిలో గల సింగరేణికి సంబంధించిన పార్కులపై దృష్టి సారించి అభివృద్ధి చేయాలన్నారు.కాలుష్య రహిత ఆహ్లాదకర వాతావరణాన్ని నెలకొల్పాలని తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని సూచించారు.క్యారం చేస్ ఫుట్బాల్ హాకీ టేబుల్ టెన్నిస్ బాస్కెట్బాల్ లతోపాటు ఇతర క్రీడలకు సంబంధించిన వాటిని ఏర్పాటు చేయడంతో పాటు శిక్షకులను కూడా ఏర్పాటు చేయాలని కోరారు.ప్రతిరోజు శిక్షణ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని,సీబీఎస్ఈ తరహాలో కార్మికుల కార్మికేతర పిల్లలకు పాఠశాల లను ఏర్పాటు చేసి మెరుగైన విద్యను అందించాల ని,సింగరేణి సంస్థ సంక్షేమ నిధులతో బెల్లంపల్లిని అభివృద్ధి చేయాలని, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.సింగరేణి ఎలక్షన్లో గెలిచిన గుర్తింపు సంఘం నాయకులు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి పైన తెలిపిన డిమాండ్లను వెంటనే కార్మికుల పట్ల ప్రత్యేక చిత్తశుద్ధి చూపిన వారవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో, తోగరి,రాహుల్, సతీష్,ఆకాశ్,తదితరులు పాల్గొన్నారు.

## నల్లపోచమ్మ,తుల్జాభవాణి ఆలయంలో భక్తులతో సామూహిక వరలక్ష్మీవ్రతం..



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు 8 (సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ యందలి సంజయ్ నగర్ 2 బిహేచ్ కే ప్రాంతంలోని నల్లపోచమ్మ,తుల్జాభవాణి ఆలయంలో ఆలయ చైర్మన్ సుధర్షన్ పర్యవేక్షణలో శ్రావణ శుక్రవారంను పురష్కరించుకుని సామూహిక వరలక్ష్మీ వ్రతాలను ఘనంగా నిర్వహించారు.పరిసర ప్రాంతాల నుండి సాంప్రదాయ వస్త్రాలతో భారీగా భక్తులు విచ్చేయగా వేద పండితుల మంత్రోచ్చారణలతో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు ఘనంగా నిర్వహించారు.ఈ వరలక్ష్మీ వ్రత పూజా కార్యక్రమంలో దాదాపు 3వందల మంది మహిళా భక్తులు పాల్గొన్నారు. వ్రతం ఆనంతరం అమ్మవారికి మహా హారతి నిర్వహించి,భక్తులకు తీర్థప్ర సాదాలను అందజేసి,పూజల అనంతరం భక్తులు మహా అన్నప్రసాదం వితరణ గావించారు.ఈ పూజా కార్యక్రమాల పర్యవేక్షణ మహా అన్న దానం కార్యక్రమాలల్లో ఆలయ కమిటీ సభ్యులు నర్సింగ్ రావు శ్రీనివాస్ రావు,సత్యం,ప్రముఖ సంఘ సేవకులు డివియస్ రాజు వంశీ,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## హిమాయత్‌సాగర్ నాలుగు గేట్లు ఎత్తివేత.. మూసీకి జలకళ





**రాజేంద్రనగర్,ఆగస్టు08(సూర్యరేఖ)** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షానికి హిమాయత్ భారీగా వరద పోటెత్తింది.భారీ వర్షాలకు హిమాయత్ సాగర్ వరద పోటెత్తడంతో..గురువారం రాత్రి 10 గంటలకు ఒక గేటును ఎత్తారు.తాజాగా శుక్రవారం ఉదయం 10 గంటలకు మరో మూడు గేట్లను ఎత్తేశారు.మొత్తం 17 గేట్లలో ఇప్పటి వరకు 4 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు.దీంతో మూసీ నదికి వరద పోటెత్తింది.వరద నీటితో మూసీకి జలకళ వచ్చింది.మూసీ ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో నదీ పరివాహక ప్రాంతాల ప్రజలను అధికారులు,పోలీసులు అప్రమత్తం చేశారు.లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.హిమాయత్ సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 1763.5 అడుగులు కాగా,ప్రస్తుత నీటిమట్టం 1763.1 అడుగులుగా ఉంది.ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 4 వేల క్యూసెక్కులు కాగా,ఔట్ ఫ్లో 1044 క్యూసెక్కులుగా ఉంది.తాజాగా ఎత్తిన మూడు గేట్లను కూడా ఒక అడుగు మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.

# ఇండియా స్వచ్ఛంద సంస్థకు ఎంబ్రాయిడరీ మిషన్ అందజేత




**కామారెడ్డి,ఆగస్టు08(సూర్యరేఖ)** రోటరీ క్లబ్ అఫ్ కామారెడ్డి సాహకారంతో పీపుల్ ఫర్ ఇండియా స్వచ్ఛంద సంస్థకు శుక్రవారం గర్గుల్ గ్రామంలో 3,80,000 విలువ గల ఎంబ్రాయిడరీ మిషన్ సబ్సిడీతో 50000 విలువ కలిగిన రైతులకు తాటిపత్రులని అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ చందర్ నాయక్ మాట్లాడుతూ మహిళలకు ఉపయోగపడే ఎంబ్రాయిడరీ మిషన్ ను అందించిన రోటరీ క్లబ్ మరియు పీపుల్ ఫర్ ఇండియా వారిని అభినందించారు.గవర్నమెంట్ ఎల్లవేళలా మహిళలకు సహకారాన్ని అందిస్తున్న దని తెలియజేశారు. విశిష్ట అతిథి డిడబ్లుఓ ప్రమీల మాట్లాడుతూ...మహిళా సాధికారిత కోసం ప్రభుత్వం ఎల్లవేళల కృషి చేస్తుందని తెలియజేశారు. రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం.జైపాల్ రెడ్డి మాట్లాడుతూ..మహిళల కుట్టు మిషన్స్,విద్యార్థులకు ట్యాబ్స్,ఉచిత వైద్య పరీక్షలు వీటితో పాటు రైతులకు ఉపయోగపడేట టువంటి కార్యక్రమాలను చేయడానికి రోటరీ క్లబ్ ముందుంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి అధ్యక్షులు శంకర్ సెక్రెటరీ సబ్బని కృష్ణహరి ప్రోగ్రామ్ చైర్మన్ రాజనర్సింహారెడ్డి,ట్రెజరర్ రమణ కుమార్,పిఫ్ఐ మెంబర్ అరవింద్, ఎంఈఓ యోసేఫ్,రోటరీ మెంబర్స్ శ్రీశైలం సుధాకర్,నవీన్ కుమార్ రైతులు భూమ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్ అవగాహన కార్యక్రమం..

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏసిపి రవికుమార్**



**బెల్లంపల్లి,ఆగస్టు08 (సూర్యరేఖ)** బెల్లంపల్లి వన్ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలో ని ఆటో డ్రైవర్లు అందరికీ రోడ్డు భద్రత నియమాలు ప్రయాణీకుల రక్షణ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెల్లం పల్లి డివిజనల్ ఏసీపీ రవి కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని డ్రైవర్లలకు మద్యం సేవించి వాహనాలు నడుప వద్దని,సరియైన ధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలని సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి సేవలో కె.వి.ఆర్



**కామారెడ్డి,ఆగస్టు08(సూర్యరేఖ)**కామారెడ్డి పట్టణంలోని రాజరాజేశ్వరి మాత ఆలయంలో ఆలయ వార్షికోత్సవం పురస్కరించుకొని అమ్మవారికి బోనాలు పట్టణ పురవీధుల్లో కళాశాల శుక్రవారం ఊరేగింపు చేశారు.ఈ కార్యక్రమానికి కామారెడ్డి శాసనసభ్యులు తాటిపల్లి వెంకటరమణారెడ్డి హాజరై అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.శాసనసభ్యులు వెంకటరమణారెడ్డికి కామారెడ్డి పట్టణ మునుర్కాపు సదర్ సంఘం సభ్యులు ఘన సన్మానం చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...రాజా రాజేశ్వరి మాత ఆలయ వార్షికోత్స వానికి రావడం తన అదృష్టమని, అమ్మవారి కృప చల్లని దీవెనలు కామారెడ్డి ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. మున్నూరు కాపు సదర్ సంఘం సభ్యులు పట్టణ పురవీధుల్లో కళాశాల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.

# ముంపు కాలనీలలో పర్యటించిన బిజెపి నాయకులు-అండగా ఉంటామని హామీ





**ఉప్పల్ బిజెపి అధ్యక్షులు మారినేని ఫణీంద్ర**

**ఉప్పల్,ఆగస్టు08(సూర్యరేఖ)** తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ఆదేశాల మేరకు మేడ్చల్ జిల్లా ఇన్చార్జి మల్లారెడ్డి సూచన మేరకు శుక్రవారం ఉప్పల్ డివిజన్లోని పలు ముంపు ప్రాంతాలను ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మారునేని ఫణీంద్ర ఆధ్వర్యంలో పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు మారినేని ఫణింద్ర మాట్లాడుతూ... హైదరాబాద్ లో వర్షం పడితే చాలు రోడ్లను వరద ముంచెత్తుతుందని గురువారం సాయంత్రం నుంచి రాత్రి వరకు కుండపోత వర్షం పడడంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. రోడ్లపై ట్రాఫిక్ జామ్ వాహనాలు గంటలకు వచ్చి నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో వర్షం వరద సమయంలో ఏదైనా సహాయం అవసరమైతే సంప్రదించాలని సూచిస్తూ అధికారులు ఎమర్జెన్సీ హెల్ప్ లైన్ నెంబర్లు ప్రకటించారు. ఉప్పల్ డివిజన్లోని పలు ముంపు ప్రాంతాలైన కావేరినగర్ సౌత్ స్వరూప్ నగర్ కాలనీ,మల్లికార్జునగర్ కాలనీ శ్రీనగర్ కాలనీ అలాగే ఉప్పల్ డివిజన్ నుండి చిలుకానగర్ వెళ్లే రహదారి పర్యటించడం జరిగింది. కాలనీ వాసులకి అక్కడ ఉన్న కొంతమంది యువకులకు హెల్ప్ లైన్ నెంబర్లు ఇస్తూ అలానే ఒకవేళ హెల్ప్ లైన్ నెంబర్ గనుక పని చేయని పక్షంలో ఖచ్చితంగా ఉప్పల్ డివిజన్ బిజెపి ఆర్మీ మీ తోడు ఉంటుందని చెప్పి డివిజన్ సంబంధించిన బిజెపి నాయకుల ఫోన్ నెంబర్లు ఇచ్చి వారికి భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు ముదిరాజ్,ఉపాధ్యక్షురాలు నామ అనిత,బిజెపి సీనియర్ నాయకులు జూలూరి శ్రీధర్ గుప్తా శ్రీనివాస్ గౌడ్,పద్మ,ఆడెపు రమేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్ పై డ్రామాలు చేస్తుంది

**భాజపా జిల్లా అధ్యక్షులు నీలం చిన్నరాజులు**



**కామారెడ్డి,ఆగస్టు 08(సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో మోసం చేస్తుందని భాజపా జిల్లా అధ్యక్షులు నీలం చిన్నారులు అన్నారు. శుక్రవారం భాజపా జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ...గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం కామారెడ్డిలో బిసి డిక్లరేషన్ 42శాతం రిజర్వేషన్లను కనిపించాలని,కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ డ్రామాలు చేస్తుందని అయినప్పటికీ ముస్లింలను బీసీలలో కలపకుండా రిజర్వేషన్ ప్రక్రియ ప్రారంభిస్తే భారతీయ జనతా పార్టీ మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న విషయం కేంద్ర మంత్రులు వివరించినప్పటికీ కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీపై విషప్రచారం చేస్తుందని ఆయన అన్నారు. ఢిల్లీలో దొంగ దీక్షలు చేపట్టిందని ఆయన అన్నారు. ఇకనైనా బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే విద్య ఉద్యోగ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అన్యాయం కాకుండా ముస్లింలను బిసి కోట నుండి తప్పించాలని అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చినమాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ బీసీలకు రిజర్వేషన్లు కల్పించకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని ఆయన అన్నారు. ఈ మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అరుణతారావు జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి,రవీందర్రావు కార్యక్రమం కన్వీనర్ వెంకటేష్ నాయకులు కిషన్రావు, మోటూరి శ్రీకాంత్, వేణు నరేందర్ కాసర్ల శ్రీనివాస్, సంతోష్ రెడ్డి, రవీందర్ రాజగోపాల్,లింగారావు, తదితరులు పాల్గొన్నారు.

# చిల్కానగర్ డివిజన్ లో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ సుడిగాలి పర్యటన





**అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ బన్నాల**

**ఉప్పల్,ఆగస్టు 08(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ లోని పలు బస్తీలు,కాలనీలో జిహెచ్ఎంసి వాటర్ వర్క్స్ అధికారులు,బస్తీ ప్రజలతో కలిసి కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతప్రవీణ్ ముదిరాజ్ శుక్రవారం సుడిగాలి పర్యటన చేశారు. డివిజన్ లోని న్యూరామ్ నగర్ కాలనీ, యాదగిరి రేషన్ షాప్ వీధిలో రూ.10పది లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులను పర్యవేక్షించారు. అనంతరం శివాలయం వీధిలో బొడ్రాయి ప్రాంతం,పెద్ద మస్జిద్ ప్రాంతం, మరల మైసమ్మ ఆలయం ప్రాంతం తెలంగాణ తల్లి విగ్రహం వెనకాల ప్రాంతం ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రాంతం నాగదేవత ఆలయ ప్రాంతంలో స్టార్మ్ వాటర్ డ్రైన్లను,పలు సిసి రోడ్లను,సీవరేజ్ లైన్,లను పరిశీలించడం జరిగింది. అనంతరం బాగా దెబ్బతిన్న పైప్ లైన్ లను,సిసి రోడ్లకు సీవరేజ్ పైప్ లైన్లకు యుద్ధ ప్రాతిపదికన నూతన ప్రతిపాదనలు తయారు చేయాల్సిందిగా జిహెచ్ఎంసి మరియు వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా బస్తీ వాసులతో కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ...ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో జిహెచ్ఎంసి,వాటర్ వర్క్స్ నుంచి నిధులను వెచ్చించి వీలైనంత త్వరలో పరిశీలించిన పనులు అన్నిటినీ కూడా త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపడతానని బస్తీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి.ఈ.వెన్నెల గౌడ్ ఏ.ఈ.రాధిక,వర్క్ఇన్స్పెక్టర్ కేదార్,వాటర్ వర్క్స్ మేనేజర్ సత్యనారాయణ,సూపర్వైజర్ ఉపేందర్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి,కోకుండా జగన్,మాజీ అధ్యక్షులు చేర్యాల శ్రీనివాస్,సకినాల ప్రసాద్ రామ్ రెడ్డి,ఎండి షఫీ,ఎండీ.గౌస్,సకినాల చందు ఎండీ హమీద్ ఫరీద్, సూరజ్ మొయినుద్దీన్,బస్తీ మహిళలు శారద, చంద్రకళ,జహీదా బేగం అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ అధికారులు తమకు న్యాయం చేయాలి..

**బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో వివరాలు తెలిపిన బాధితులు..**




**బెల్లంపల్లి,ఆగస్టు08(సూర్యరేఖ)** బెల్లంపల్లి మండలం మాల గురిజాల గ్రామంలో 3 గుంటల భూమికి బదులు 13 గుంటల భూమిని అక్రమంగా పట్టా చేసుకున్న గ్రామానికి చెందిన కామెర నారాయణపై అధికారులు చర్యలు తీసుకోని, అక్రమ పట్టా రద్దు చేయాలని బాధితులు డిమాండ్ చేశారు. బెల్లంపల్లి టేకుల బస్తీ ప్రెస్ క్లబ్ లో వారు మాట్లాడుతూ. రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ జరిపి తమ భూమిని గుర్తించి తమకు దక్కేలా చేయాలని వేడుకున్నారు. బాధితులకు అండగా నిలుస్తున్న నేతకాని మహర్ జిల్లా అధ్యక్షులు గోమాస శ్రీకాంత్ పై,స్థానిక నేతకాని నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని నేతకాని మహర్ జిల్లా అధికార ప్రతినిధి తాళ్లపల్లి రాజలింగు మండిపడ్డారు.


## బండారు దత్తాన్నఆత్మకత పుస్తకం అందుకున్నదేవర శ్రీనివాస్.



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు08(సూర్యరేఖ)**హర్యానా రాష్ట్ర మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను భారతీయ జనతా పార్టీ అనుబంధ కిసాన్ మోర్చా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. దత్తాత్రేయ చేతుల మీదుగా ఆయన జీవిత చరిత్ర ప్రజలకథెనా ఆత్మకథ పుస్తకాన్ని అందుకుని,కుమారుని నిశితార్థం ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా దేవర శ్రీనివాస్ మాట్లాడుతూ...భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా 1980లో నియమితులైనారని,1981 నుండి 89 కాలంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవిలో ఉన్నారన్నారు. తొలిసారిగా సికింద్రాబాదు స్థానం నుంచి భారతీయ జనతా పార్టీ తరఫున 1991లో బండారు దత్తాత్రేయ లోక్ సభకు ఎన్నికైనారని తెలిపారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా 1996,98 కాలంలో కొనసాగరని,1998,99,2014లోను ఇదే స్థానం నుంచి భాజపా పక్షాన విజయం సాధించడం,రెండు సార్లు కేంద్ర మంత్రిమండలిలో స్థానం పొంది,కేంద్రంలో పలు పార్లమెంటరీ కమిటీలలో పనిచేశారు. వాజ్పేయి హయాంలో రైల్వే శాఖా మంత్రిగా మోదీ ప్రభుత్వంలో కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా బండారు దత్తాత్రేయ పనిచేశాడు. 2019లో కేంద్ర ప్రభుత్వం హిమాచల్ప్రదేశ్ గవర్నర్ గా బండారు దత్తాత్రేయను నియమించిందని దేవర శ్రీనివాస్ కొనియాడారు.

## ఘనంగా వరలక్ష్మీ వ్రతం వేడుకలు..





**రాజేంద్రనగర్,ఆగస్టు08 (సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం వేడుకలు సాంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహించారు. మహిళలు అమ్మవారి ఆలయాలకు చేరుకొని వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వారివారి స్వగృహాల్లో వరలక్ష్మీ తల్లిని అత్యంత సుందరంగా పూలు, నగలతో అలంకరించి వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించా రు. అనంతరం ముత్తైదేవులను పిలిచి వాయనాలను పంచిపెట్టారు నిర్వహించారు. అమ్మవారికి ఇష్టమైన పండ్లు,పువ్వులు పిండి వంటకాలు పెట్టి పూజించారు. సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ రాజేంద్రనగర్ మైలార్ దేవ్ పల్లి,శివరాంపల్లి,భవాని కాలనీతదితర ఆలయాల్లో లక్ష్మీదేవి పూజలు నిర్వ హించారు. వందలాది మంది భక్తులు ఆలయాల్లో పూజలు చేశారు. ఈ మేర కు మైలార్ దేవులపల్లి డివిజన్ భవాని కాలనీలో ఔరాది రమేష్ ముదిరాజ్ నివాసంలో ఆయన సతీమణి సంగీత మహిళలకు పసుపు బొట్టును అందించారు. శ్రీమహావిష్ణువు సతీమణి లక్ష్మీదేవి అష్టావ తారాలలో వరలక్ష్మి ఒకరు వరాలు ఇచ్చే తల్లి వరలక్ష్మిగా భక్తులు కొలుస్తారు. వివాహమైన స్త్రీలు కుటుంబ శ్రేయస్సు కోసం వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తారు.

# ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ధర్నాకు సంఘీభావం తెలిపిన ఉప్పల్ కాంగ్రెస్ శ్రేణులు





**ఉప్పల్,ఆగస్టు08(సూర్యరేఖ)** తెలంగాణలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీలో నిర్వహించిన మహా ధర్నాలో ఉద్యమానికి మద్దతుగా వెళ్లిన మాజీ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్, జన్నంపల్లి వెంకటేశ్వరరెడ్డి బోరంపేట కృష్ణ తదితరులు ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మహాధర్నా వేదికపై కలిసి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు కేంద్రంపై ఒత్తిడి తేవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమాలకు తమ సంపూర్ణ మద్దతు తెలిపేందుకు ఢిల్లీకి వచ్చామని తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు అగ్రనాయకులు పాల్గొన్న ఉద్యమం విజయవంతమైందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించే వరకు అన్ని విధాల కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నేతలకు హామీ ఇచ్చారు

# చిలుకానగర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు





**పండుగ సాయన్నను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి..**

**ఉప్పల్,ఆగస్టు 08(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ లోని ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొంపల్లి రవీందర్ ముదిరాజ్,జనరల్ సెక్రెటరీ పంగ సత్యనారాయణ ముదిరాజ్, కోశాధికారి కావలి నరసింహ ముదిరాజ్, ఆధ్వర్యంలో చిల్కానగర్ చౌరస్తాలో మహనీయుడు పండుగ సాయన్న జయంతి ముదిరాజు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మాజీ ఎంబీసీ చైర్మన్ తాండూరి శ్రీనివాస్, చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,బిజెపి పార్టీ నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు ముదిరాజ్, సంఘం మాజీ అధ్యక్షులు, ముఖ్య సలహాదారులు, కార్యవర్గ సభ్యులు అందరూ కలిసి పండుగ సాయన్న జయంతిని పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పండుగ సాయన్న పోరాటం కేవలం భౌతిక దోపిడీకి వ్యతిరేకంగా మాత్రమే కాదు,సామాజిక న్యాయం కోసం, రాజ్యాధికారంలో బీసీలకు న్యాయమైన వాటా కోసం సాగిన పోరాటం అన్నారు.పండుగ సాయన్నను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు

# మహంకాళీ ఆలయంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా సామూహిక వరలక్ష్మీవ్రతాలు





**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు08(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ లోని మహంకాళీ ఆలయంలో ఆలయ చైర్మన్ గోడుగు ఆంజనేయులు పర్యవేక్షణలో శ్రావణ శుక్రవారంను పురస్కరించుకుని సామూహిక వరలక్ష్మీ వ్రతాలను ఘనంగా నిర్వహించారు.పరిసర ప్రాంతాల నుండి సాంప్రదాయ వస్త్రాలతో భారీగా హాజరైన భక్తులు విచ్చేయగా వేద పండితుల మంత్రోచ్చారణలతో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు ఘనంగా నిర్వహించారు.ఈ వరలక్ష్మీ వ్రత పూజా కార్యక్రమంలో దాదాపు 2వందల మంది మహిళా భక్తులు పాల్గొన్నారు.వ్రతం అనంతరం అమ్మవారికి మహా హారతి నిర్వహించి,భక్తులకు తీర్థప్రసాదాలను అందజేసి,పూజల అనంతరం భక్తులు మహా అన్నప్రసాదం వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో సేవకులు ఆకుల సుదర్శన్ ముదిరాజ్ పి.బాలకృష్ణ అరవింద్ బి.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలోని పేద వైద్య విద్యార్థుల ఫీజులు చెల్లిస్తానన్న ఎమ్మెల్యే బండారి



**ఉప్పల్,ఆగస్టు08(సూర్యరేఖ)**మెడికల్ కళాశాల కన్వీనర్ కోటాలో ఎంబీబీ ఎస్ సీటు సాధించిన అర్హత కలిగిన నియోజకవర్గ పరిధిలోని పేద విద్యార్థులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎంబీబీఎస్ చదువుకు అయ్యే ఫీజు చెల్లించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఉప్పల్ ఎమ్మెల్యే తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలోని 10 డివిజన్ల పరిధిలో వైద్య విద్య అభ్యసించే విద్యార్థులు ఎవరైనా ఉంటే తెలియజేయాలని కోరారు. వివరాలకు ఎమ్మెల్యే కార్యాలయంలోని రఘు (పి. ఎ) 97036 99999 ఫోన్ నెంబర్లు సంప్రదించి వివరాలు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు.

## మృతుడి కుటుంబానికి చెక్కు అందజేసిన కేవీఆర్



**కామారెడ్డి,ఆగస్టు08(సూర్య రేఖ)** గాయత్రి బ్యాంకు కామారెడ్డి శాఖలో బ్యాంకు ఖాతాదారులైన దండాల పోచయ్య ప్రమాదవశాత్తు మరణించగా మృతుడిది గాయత్రి కో ఆప్షన్ అర్బన్ బ్యాంకులో గల గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాపై గల ప్రమాద భీమా సౌకర్యం ద్వారా నామిని భార్య దండాల లతకు రూ.లక్ష రూపాయల చెక్కును కామారెడ్డి ఎమ్మెల్యే కటిపల్లి వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమానికి బ్రాంచ్ మేనేజర్ ఈరపల్లి రాజు,జూనియర్ ఆఫీసర్ లక్కబత్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కామారెడ్డి శాసనసభ్యులు వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ..మధ్యతరగతి వ్యాపార ఉద్యోగ వర్గ ప్రజలకు గాయత్రి బ్యాంకు వారు రుణాలను ఇస్తున్నారని నామమాత్రపు చార్జీలతో రూ.లక్ష ప్రమాద భీమా ద్వారా ఖాతాదారుల కుటుంబాలకు తమ వంతు బాధ్యత నిర్వహించగలుగుతున్నారని ఆయన అన్నారు.వినియోగదారులకు 24 గంటలు ఏటీఎంలో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా కామారెడ్డి పరిసర ప్రాంత ప్రజలు నగదు అవసరాలకు తీరుస్తున్నామని బ్యాంక్ మేనేజర్ తెలిపారు.బ్రాంచ్ మేనేజర్ ఈరపల్లి రాజు మాట్లాడుతూ. ఎంఐసిఆర్ఓ ఏటీఎం ఎఇపిఎస్ సేవల ద్వారా వినియోగదారులకు చెల్లింపులు చేయడం జరుగుతుందని,వినియోగదారులకు ఈ కేవైసీ ద్వారా ఖాతాలను ఓపెన్ చేయడం జరుగుతుందని కేవలం 0.88 సాలూరి వడ్డీకే బంగారు ఆభరణాలపై గ్రామంకు అత్యధికంగా రూ.6 వేలతో రుణాలను అందిస్తున్నామని,అలాగే రైతులకు వ్యవసాయ రుణాలను కూడా అందిస్తున్నామని తెలియజేశారు.బ్యాంకు కస్టమర్ సర్వీస్ పాయింట్ బ్యాంకింగ్ కరస్పాండెంట్ నియమించి వినియోగదారుల చెంతకు బ్యాంకు సేవలను తీసుకొచ్చారని తెలియజేశారు.సేవింగ్ ఖాతాలు ప్రారంభించుటకు కావలసిన ఫోటో,జిరాక్స్ ను బ్యాంకు ముందే ఉచితంగా అందిస్తున్నామని వ్యాపారస్తులకు,వ్యాపార వృద్ధికి రుణాలను అందిస్తున్నామని,అలాగే కిసాన్ వికాస పత్రాలు,పోస్టాఫీస్ డిపాజిట్ లపై కూడా కేవలం జీరో పాయింట్ 83 పైసలకి అనగా 10 శాతం రేటుకురుణ సౌకర్యం అందిస్తున్నామని వినియోగదారుడు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు.

## సీఎం ఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**కొల్చారం,ఆగస్టు08(సూర్య రేఖ):** కౌడిపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అందజేశారు.కౌడిపల్లి మండలంలోని భుజిరంపేట గ్రామానికి చెందిన దండు లింగంకి రూ.13,500 చెక్కును,అజ్మీరా రూప్ సింగ్ కి 60 వేల రూపాయల చెక్కును,అజ్మీరా మున్యాకి రూ.33 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు.

## పేద కుటుంబానికి సీఎం ఆర్ ఎఫ్ ఎంతో మేలు

**- నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి..**



**కొల్చారం,ఆగస్ట్08(సూర్య రేఖ):** నర్సాపూర్ నియోజకవర్గంలోని పలు మండలాలలోని గ్రామాలకు చెందిన భాదితుల కుటుంబ సభ్యులకు రూ.3,03,500 చెక్కులను నర్సాపూర్ పట్టణ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునితారెడ్డి మాట్లాడుతూ..ఆర్థిక ఇబ్బందులున్న ప్రతి పేద కుటుంబానికి సీఎం ఆర్ఎఫ్ ఎంతో మేలుజరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ బల్దియా మాజీ ఉపాధ్యక్షులు నయీం ఉద్దీన్,నాయకులు కవిత అమర్ సింగ్,సత్యం గౌడ్,షేక్ హుస్సేన్,మద్దెల జనార్ధన్,మధుకర్ రెడ్డి చిరివేళ్ళ ప్రసాద్,బొడ్ల నవీన్ గుప్త,ఎల్లమయ్య,గుంజరి ప్రవీణ్ కుమార్ సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,మర్రి మహేందర్ రెడ్డి,మనోహర్ రెడ్డి శ్రీశైలంయాదవ్ అశోక్ రెడ్డి,నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బీసీల నోటి కాడి బుక్కను కొట్టొద్దు

**మతం పేరుతో రిజర్వేషన్లను అడ్డుకోవద్దని అన్ని రాకీయ పార్టీలకు విజ్ఞప్తి..**

**ప్రొ.జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బీసీ సెల్ ప్రారంభించిన**

**రాష్ట్ర బలహీన వర్గాల సంక్షేమ,రవాణ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్**

**భారత దేశం పుష్పగుచ్ఛం లాంటిది,నేటికి 40 బీసీ కులాల జాడలేదు..కమీషన్ చైర్మన్ టి.నిరంజన్**

**బీసీ బిడ్డగా ప్రధాని రిజర్వేషన్ల బిల్లు ఆమోదించాలి: ఎమ్మెల్యే టి.టి.ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్,ఆగస్టు08(సూర్యరేఖ)** బీసీలకు 42 శాతం రిజర్వేన్లు తీర్మాణం చేశాం.. అందులో మత పరమైన రిజర్వేషకు స్థానం లేదని రాష్ట్ర బలహీన వర్గాల సంక్షేమ,రవాణ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు.బీసీల నోటి కాడి బుక్కలా రిజర్వేషన్ ఫలాలను కొట్టేయవద్దని ఆయన రాజకీయ పార్టీలను కోరాడు.శుక్రవారం రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీసీ సెల్ ను మంత్రి,తెలంగాణ రాష్ట్ర బీసీ కమీషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్,స్థానిక ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొ.అల్దాస్ జానయ్య,లతో కలసి ప్రారంభించారు. అనంతరం న్యూఅకాడమిక్ బ్లాక్ లో సెమినార్ హాల్ ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం బిసి బోధన, బోధనేతర అధికారులు సిబ్బంది,విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ...42 శాతం బీసీలు ఒక్క గొంతుక కావాలని పిలుపునిచ్చారు. ఇక్కడ అరవై సంవత్సరాలుగా బీసీ సెల్ లేకపోవడం బాధకరమన్నారు.సుప్రీమ్ కోర్టు మార్గదర్శకాల మేరకు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బీసీ సెల్ ఏర్పాటుకు అనుమతివ్వాలని కోరిన గత పాలకులు అడ్డు కాలు చేశారన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3, 4 ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం తెలిపిందన్నారు. మతం పేరుతో రిజర్వేషన్లను అడ్డుకోవద్దని అన్ని రాకీయ పార్టీలకు ఆయన విజ్ఞప్తి చేశారు.బిసి విభాగం ద్వారా హక్కులను కాపాడుకోవడంతో పాటు విద్య,ఉపాధి,ఉద్యోగం,ఎంచుకున్న అవకాశాల కల్పనకు కృషి జరుగాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చేది వ్యవసాయానికని వ్యవసాయ విశ్వవిద్యాలయ భద్రతకు తమ ప్రభుత్వం అంతే ప్రాముఖ్యత ఇస్తుందని తెలిపారు.సిడ్నీవిశ్వవిద్యాలయంతో సంప్రదింపులు జరుపుతున్న ఒప్పంద ప్రక్రియకు ప్రభుత్వ పరంగా సహకారం ఉంటుందని మంత్రి తెలిపారు.ఉపకులపతి అల్దాస్ జానయ్య నేతృత్వంలో ప్రవేశపెట్టిన నూతన కోర్సులకు సంబంధించి విదేశీ విద్యను అభ్యశించేందుకు విదేశాలకు వెళ్లే యూజీ,పీజీ విద్యార్థులకు 10 మంది చొప్పున ప్రభుత్వ పరంగా ఆర్థిక చేయుతనిచ్చే అంశాన్ని




త్వరిగతిన పూర్తి చేయడానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.అలాగే రాష్ట్రంలో అన్ని వ్యవసాయ కళాశాలల వద్ద విద్యార్థులు, సిబ్బందికి రవాణ సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులను ఆయా సమయాల్లో అందుబాటులో తిరిగే విధంగా చర్యలు తీయంటామన్నారు.ఆలోచన కుందేలులా ఉంటుందని. ఆచరణ తాబేలు వంటిదంటూ ప్రభుత్వం శాఖ పరంగా తీసుకునే నిర్ణయాలకు కొంత సమయం పడుతుందని,ఇచ్చిన హామీలు తప్పక నేరవేర్చుతామని తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఇకపై రెట్టింపు ఉత్సాహంతో ముందు వెళ్లాలని వర్సిటీ బిసి అధికారులు సిబ్బంది విద్యార్థులకు సూచించారు.శాస్త్రీయమైె విత్తనాభివృద్ధికి మరింత కృషి చేయాలని తెలిపారు.తాను ప్రారంభించిన వర్సిటీ బిసి విభాగ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ తన నిధుల నుంచి రూ 10 లక్షలు మంజూరు చేసినట్లు మంత్రి సభా ముఖంగా వెల్లడించారు.

**భారత దేశం పుష్పగుచ్ఛం లాంటిది..**
**బీసీ కమీషన్ చైర్మన్ జి.నిరంజన్**

భారత దేశం రంగు,రంగుల పూలతో కూడిన పుష్పగుచ్ఛం లాంటిదని తెలంగాణ రాష్ట్ర బీసీ కమీషన్ చైర్మన్ జి.నిరంజన్ అన్నారు.అదే మాదిరి కుల,మత,వర్గాలు,ప్రాతీయత మన దేశంతో ముడిపడి ఉన్నాయని గుర్తు చేశారు.దేశంలో జనాభ పరంగా అత్యధిక శాతం ఉన్నది బీసీలు అని ఆయన చెప్పారు.జాతీయ బీసీ కమీషన్ గుర్తించి 130 కులాలలో ఇప్పటికి 40 కులాల జాడలేదని ఆవేధన వ్యక్తం చేశారు.బీసీ ఉద్యోగుల రిజర్వేషన్ల కోసం వివిధ ప్రభుత్వ శాఖల నుంచి వివరాలు కోరినా అధికారులు ఇవ్వకపోవడం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు.ఆనాడే ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల అమలు చేసినా,బీసీ రిజర్వేషన్ల అమలుకు అప్పట్లో ఎందుకు ప్రాధాన్యత ఇవ్వలేదో తెలియడం లేదన్నారు. జాతీయ బీసీ కమీషన్ నివేధించన మేర మిగిలిన 40 కులాలను గుర్తించేందుకు పూరిస్థాయిలో కృషి చేస్తున్నట్లు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.బీసీలు తమ హక్కుగా పొందాల్సిన వివిధ అంశాలపై ఈనెల 20వ తేదీన ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు బీసీ కమీషన్ చైర్మన్ తెలిపారు.వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని బీసీ ఉద్యోగుల పదోన్నతుల విషయంలో న్యాయమైన అవసరమైన మేర బీసీ కమీషన్ సహకారం ఉంటుందని జి.నిరంజన్ హామీ ఇచ్చారు.

**బీసీ బిడ్డగా ప్రధాని రిజర్వేషన్ల బిల్లు ఆమోదించాలి..**
**ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కెబినేట్ తీర్మాణించిన బిల్లుకు ఒక బీసీ బిడ్డగా ప్రధాన మంత్రి కేంద్ర ప్రభుత్వ ఆమోదం తెలపాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ కోరారు. పట్టుదల గల నాయకుడిగా ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల పక్షాన నిలిచారని గుర్తు చేశారు.గతంలో ఎన్నడులేని విధంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి బీసీ బిడ్డను ఉప కులపతిని చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు.ఒక బీసీగా ఈ ప్రాంతలోనే పుట్టిన తనను బీసీలంతా కలసి నాలుగు సార్లు శాసన సభ్యుడిగా ఎన్నుకున్నారని చెప్పారు.బీసీల అభివృద్ధి,సంక్షేమం సాధనలకు ఐఖ్యమత్యం ముఖ్యమని గుర్తు చేశారు. ఇరవై ఏళ్లలో ఇక్కడ పని చేసిన విసిలపై అనేక ఫిర్యాదు తనకు అందినా,జానయ్య ఉప కులపతిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటికి ఒక్క ఫిర్యాదు లేదంటే రాజ్యాంగాన్ని అనుసరించి ఆయన కొనసాగిస్తున్న పాలనకు నిదర్శనమని ఎమ్మెల్యే అన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయం అసోసియేట్ డీన్ గోవర్ధన్,ప్రొఫెసర్ డాక్టర్ సుజాత బీసీలుగా తాము పడ్డ ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రికి వివరించారు.బీసీ సెల్ ఇంచార్జిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ దామోదరరాజు బీసీ బోధనేతర సిబ్బంది నాయకుడు భిక్షపతి,ఎమ్మెస్సీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని భావన,విద్యార్థి కవి రాజు పలు అంశాలను మంత్రి,బీసీ కమీషన్ చైర్మన్, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకళ్లారు.

## మీరు నాటిన మొక్కకు ఆహారంగా నీరు క్రమం తప్పక పోయాలి





ఆదిత్య హైస్కూల్లో నిర్వహించిన వన మహోత్సవంలో విద్యార్థులకు ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ హితవు.

**రాజేంద్రనగర్,ఆగస్టు08(సూర్యరేఖ)** ప్రతి విద్యార్థి తాను నాటిన మొక్కకు ప్రతి రోజు క్రమ పద్ధతిలో నీరు పోసి పెంచాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ కోరారు.నేడు మీరు నాటే చిన్న మొక్కనే రేపటికి మహా వృక్షమై సమాజానికి ఫలాలను,ఆక్సిన్ను అందిస్తుందన్న సత్యాన్ని విద్యార్థులంకా గ్రహించాలని చెప్పారు. శుక్రవారం కాటేదాన్ వెంకటేశ్వరకాలనీలోని ఆదిత్య హైస్కూల్లో నిర్వహించిన 'వన మహోత్సవం'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... వాతావరణ సమతుల్యతను కాపాడేది పచ్చదనమే అన్నారు. అడవులు వృద్ధి చెందింతే ప్రకృతి రమణీయత ఉట్టిపడుతుందని బస్తీలు,కాలనీలో చెట్లు పెరిగితే వాయు కాలుష్యాల భారీ నుంచి మనిషిని రక్షింస్తుందన్నారు.విద్యార్థులు ప్రతిరోజు ఉదయం టిఫిన్,మధ్యాహ్నం,రాత్రికి బోజనం ఏలా చేస్తారో నాటి మొక్కకు కూడా రెండు పూటల నీటి అందించాలని చెప్పారు.మీరు నీళ్లు సేవిస్తారు కాదా.?మరి మొక్కకు మీ వంతుగా ప్రతి రోజు నీళ్లు పోస్తారా.? అని ఆయన విద్యార్థులను అడిగారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పాఠశాల చైర్మన్ ఉస్కెమూరి నిరంజన్,కరస్పాండెంట్ సంకూరి జయప్రకాష్,డైరెక్టర్లు అనితా రామకృష్ణ,వి.శిరీష, ప్రిన్సిపల్ ఎనగాండ్ల కృష్ణారెడ్డి,తదితరులతో కలసి స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాంతాల పెద్దలు ఎద్దుల మాదవరెడ్డి,సుధాకర్ గౌడ్,కళ్లెం అంజయ్య,ఎస్.స్వామిగౌడ్,అంజనీగౌడ్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్.ధనంజయ్ బీఆర్ఎస్ నాయకుడు కొంపల్లి జగదీష్,స్థానికులు గోపాల్, రాము,గోపి తదితరులు పాల్గొన్నారు.

### తహసిల్దార్ జ్యోతి మరణం రెవెన్యూ శాఖకు తీరని లోటు

మంచిర్యాల ఆర్.డి.ఓ గూడూరు శ్రీనివాస రావు



**మంచిర్యాల,ఆగస్టు08(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా నెన్నెల మండల తహసిల్దారుగా విధులు నిర్వహిస్తూ గత మంగళవారం గుండెపోటుతో అకాల మరణం చెందిన కుమారి జ్యోతి మరణం రెవెన్యూ శాఖకు తీరని లోటు అని మంచిర్యాల ఆర్డీవో గూడూరు శ్రీనివాసరావు అన్నారు.శుక్రవారం మంచిర్యాలలోని ట్రెసా భవనంలో ట్రెసా ఆధ్వర్యంలో ఆమె సంస్మరణ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్.డి.ఓ. మాట్లాడుతూ. రెవెన్యూ ఉద్యోగులకు ఈ మధ్యన చాలా ఒత్తిడి ఉందని,పనిచేసేటప్పుడు ఒత్తిడికి గురి కావద్దని అన్నారు.ఈ సందర్భంగా పలువురు తహశీల్దార్లు రెవెన్యూ ఉద్యోగులు,ట్రెసా నాయకులు మాట్లాడుతూ..తహశీల్దార్ జ్యోతి ఒక ధైర్యవంతురాలైన రెవెన్యూ అధికారి అని,అందరితో కలుపుగోలుగా ఉండే గొప్ప వ్యక్తి అన్నారు.అలాంటి అధికారి కూడా ఒత్తిడికి గురై ఆమె ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు.ఇటీవల జరిగిన రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే క్రమంలో ఒత్తిడికి గురవడం కూడా ఆమె మరణానికి ఒక కారణమని పలువురు అన్నారు.ఈ సందర్భంగా ఉద్యోగులు ఆమెతో పనిచేసిన కాలాన్ని గుర్తు చేసుకొని భావోద్వేగానికి గురి అయ్యారు.అంతకు ముందు ఉద్యోగులందరు ఆమె ృతికి సంతాప సూచకంగా రెండు నిముషాలు మౌనం పాటించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.ఈ సంస్మరణ సభలో ట్రెసా జిల్లా అధ్యక్షులు ఇట్యాల కిషన్,కార్యదర్శి ఎల్ కృష్ణ, ట్రెసారాష్ట్ర ఉపాధ్యక్షులు డి మధుసూదన్,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు,దేశ్ పాండే, టి.జి.ఓ.అధ్యక్షురాలు వనజా రెడ్డి,టి.ఎన్.జి.ఓ అధ్యక్షులు గడియారం శ్రీహరి,టి.జి.ఆర్.ఎస్.ఏ. అధ్యక్షులు పోచయ్య, మంచిర్యాల తహసీల్దార్ రహఫతుల్లా,మందమర్రి తహసిల్దార్ పనగంటి సతీష్ కుమార్‌శర్మ, జిల్లాలోని తహశీల్దార్లు,నాయబ్ తహశీల్దార్లు,రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

### మంజీర విద్యాలయంలో రాఖీ పండుగ..



**రామాయంపేట,ఆగస్టు08(సూర్య రేఖ)** స్థానిక మంజీర విద్యాలయం లో రాఖీ పండుగ ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి వాసవీలు మాట్లాడుతూ..రాఖీ,రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి జంద్యాల పూర్ణిమ అని కూడా పిలుస్తారన్నారు. అన్నాచెల్లెళ్ల,అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. అన్నకుగాని,తమ్మునికిగాని ప్రేమ సూచకంగా సోదరి రాఖీ కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషమన్నారు.రాఖీ అనగా రక్షణ బంధం,ఇది అన్నా చెల్లెల్లు,అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహోత్తరమైన పండుగ అని అన్నారు.చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ అని వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ సురేష్,శ్రీనివాస్ జయప్రకాశ్ శ్రీశైలం అనిల్,సౌమ్య,సుధాకర్,భవాని,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

### ఎస్సై మహమ్మద్ మోహినోద్దీన్ ను శాలువాలతో సన్మానించిన ముస్లిం మైనార్టీ సోదరులు



**కొల్చారం,ఆగస్టు08(సూర్య రేఖ):** కొల్చారం ఎస్సై మహమ్మద్ మోహినోద్దీన్ ను మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన స్థానిక ముస్లిం మైనారిటీ సోదరులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్సై మహమ్మద్ మోహినోద్దీన్ ను మైనార్టీ సోదరులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మస్జిద్ ఇమామ్ మహమ్మద్ ఈసాక్ మాజీ కోఅప్షన్ సభ్యులు ఖదీర్ ఫైయజ్ మున్ను రియాజ్ యునుస్ సమీర్ హైమద్,అర్షద్,మహబూబ్,సయ్యద్ ఫాహాద్ పాషా,అదిల్ పాల్గొన్నారు.

# వరద బాధితులకు నష్ట పరిహారం ఇవ్వాలి

**వరద సమస్యల బాధ్యత అధికారులు,గత ప్రజాప్రతినిధులదే..**

**ముందు చూపు లేకపోవడంతో వరద సమస్యలు..**

**మణికొండ మున్సిపాలిటీలోని వరద బాధితులను పరామర్శించిన**

**రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి**





**మణికొండ,ఆగస్టు08(సూర్యరేఖ)**వర్షాల కారణంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర యువ నాయకుడు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు.ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.మణికొండలో ఇటీవల కురిసిన భారీ వర్షానికి నీట మునిగిన కాలనీలలోని ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను తెలుసుకోవడానికి ఆయన మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ,ఇతర పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి పర్యటించారు. నీట మునిగిన ఇళ్లను,రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతలను సందర్శించి బాధితులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పలు చోట్ల బాధితులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ..పేదల ఇళ్లలోకి వరద నీరు వచ్చి సర్వం కోల్పోయారని ప్రభుత్వం తక్షణమే తగిన పరిహారం అందించాలన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వరద బాధితులకు రూ.10 వేలు అందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బాధితులకు అండగా తమ పార్టీ శ్రేణులు నిలబడతాయని ఆయన అన్నారు.స్థానికంగా ప్రఖ్యాతిగాంచిన శివాలయంకు చెందిన ప్రహారీగోడ పడిపోవడం వలన ఇళ్ళు కూలడం అదృష్టవశాత్తు ప్రాణనష్టం జరుగలేదు కానీ కట్టుబట్టలతో కుటుంబ సభ్యులు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వారికి ప్రభుత్వం తరపున తగిన నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు.మిగిలిన ఆలయ ప్రహారీగోడ ఎప్పుడూ కూలుతుందో అని స్థానికులు భయాందోళనలకు గురవుతున్నట్లు వివరించారు.పరిష్కార మార్గంగా మున్సిపల్ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.హెచ్ఎండీఏ లేఔట్ ప్రకారం అలకాపూర్ లో గల ప్రతి రహదారి ప్రక్కన నీటి పారుదలకు గాను స్ట్రాం వాటర్ డ్రైన్ కాలువ కట్టడం కొన్ని చోట్ల కబ్జాకు గురి కావడం, డ్రైనేజ్ వ్యవస్త ఏమో సరిగా లేనందువలన నీటి పారుదల సక్రమంగా లేక చాలా చోట్ల వర్షపు నీరు అపార్ట్మెంట్ల లోకి రావడం మూలాన ప్రజలు నానా ఇబ్బందుల పాలవడం జరిగిందని,అదే మాదిరి పందెం వాగు ప్రక్కన గల ఈవీవీ కాలనీలోని అపార్ట్మెంట్ స్థానికులకు కలిగిన అసౌకర్యాలకు పూర్తి బాధ్యత స్థానిక మున్సిపాలిటీ అధికారులు గత కౌన్సిల్ ప్రజా ప్రతినిధులేదనని అన్నారు.ఇక



ముందు ప్రజల సౌకర్యార్థం ప్రణాళికాబద్దంగా పనులు చేపట్టాలని,భిన్నంగా నామమాత్రంగా పనులు సాగితే పర్యవేక్షించే అధికారులపై చర్యలు తీసుకోవాలని మణికొండ మున్సిపాలిటీ భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.

# శ్రీసరస్వతి శిశు మందిర్ శివరాంపల్లి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సామూహిక వరలక్ష్మి వ్రతం





**పాల్గొన్న పాఠశాల సమితి అధ్యక్షులు**
**శ్రీ పెండ్యాల చంద్రమోహన్**

**రాజేంద్రనగర్,ఆగస్టు08(సూర్యరేఖ)** మన సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థి దశ నుంచే తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని శ్రీసరస్వతి శిశు మందిర్ శివరాంపల్లి ఇంగ్లీష్ మీడియం పాఠశాల సమితి అధ్యక్షులు పెండ్యాల చంద్రమోహన్ అన్నారు.శుక్రవారం శ్రావణమాసం శుక్రవారాన్ని పురస్కరించుకొని పాఠశాలలో "సామూహిక వరలక్ష్మీ వ్రతం" కార్యక్రమం 25 మంది మాతలచే నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈ వరలక్ష్మీ వ్రతము ప్రతి సంవత్సరం శ్రావణ మాసం రెండవ శుక్రవారం శ్రవణ నక్షత్రంలో ఆచరించాలని సాక్షాత్ ఆ పరమశివుడే పార్వతీదేవికి చెప్పారన్నారు.ఈ వ్రతమును మహిళలు తమ సౌభాగ్యము,తన భర్త క్షేమము కొరకు,తన కుటుంబము సకల సిరిసంపదలతో తులతూగాలని భక్తిశ్రద్ధలతో ఆచరిస్తారన్నారు.ఈ వ్రతము శ్రీమహా విష్ణువు వారి ఆధీనంగా అత్యంత పవిత్రంగా భావించబడుతుందన్నారు. ఈ వ్రతములో లలితా సహస్రనామా లు,విష్ణ సహస్రనామాలు,ఓం నమో భగవతే వాసుదేవాయ నమః శ్లోకాలు జపిస్తూ వ్రతమును ఆచరించారు.ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు సదాల చంద్రారెడ్డి,సమితి కోశాధికారి కందాడ జంగారెడ్డి,సమితి సభ్యులు రాగి చెట్టి యాది రెడ్డి శీల సంతోష్ కుమార్,కమిటీ కార్యదర్శి గొట్టే అనిల్,సభ్యులు సదాల శంకర్ రెడ్డి పాఠశాల ప్రధానాచార్యులు కావలి శ్రీనివాస్ ఆచార్య బృందం పాల్గొన్నారు.

# స్నేహపురి కాలనీలో భూగర్భ డ్రైనేజీ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్

**ఉప్పల్,ఆగస్టు08(సూర్య రేఖ):** ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ పరిధిలోని స్నేహపురి కాలనీలో రూ.ఐదు లక్షల వ్యయంతో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ శుక్రవారం పర్యవేక్షించారు.చాలా కాలంగా ఉన్న సమస్యను పరిష్కరిస్తున్నందుకు కాలనీవాసులు కార్పొరేటర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.డ్రైనేజీ నిర్మాణం తరువాత సిమెంటు రోడ్డు వేయాలని కోరడం జరిగింది. దానికి కార్పోరేటర్ ప్రతిపాదనలు పంపడం జరిగిందని తొందర్లోనే నిధులు మంజూరు చేయించి రోడ్లు కూడా వేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ కేజే ఎన్ భూపాల్ రెడ్డి, వెంకటస్వామి భూమయ్య టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్,సీవరేజ్ సూపర్వైజర్ రాకేష్



తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ రక్ష..రాఖి..!

**అన్నాచెల్లెళ్ల అనుబంధానికి రక్షాబంధన్..**
**రాఖీలతో వెల్లి విరియనున్న ప్రేమను రాగాలు..**
**మార్కెట్లో కనువిందు చేస్తున్న రాఖీలు..**
**కొనుగోళ్లలో నిమగ్నమైన చెల్లెమ్మలు..**





**రామాయంపేట,ఆగస్టు08(సూర్య రేఖ)** సోదరి సోదర పదిలం..అన్న..చెల్లి..అక్క..తమ్ముడు వినడానికైనా పిలవడానికి అయినా నాలుగే వరుసలు.కష్టసుఖాల్లో జీవితాంతం ఒకరికొకరు అండగా ఉంటామనే ధీమానిచ్చే బంధాలు నూరేళ్ల నిండు జీవితానికి కొండంత భరోసానిచ్చే అనుబంధాలు,అడుగడుగునా సంరక్షణను చాటే నమ్మకాలు. ముక్కోటి దేవతలు ముచ్చటపడే రక్త బంధాలు.ప్రతి అడుగులోనూ అండగా ఉంటామని,టీ రక్షణగా నిలుస్తామని,అభయమిచ్చే అన్నదమ్ముల చేతికి అక్కాచెల్లెళ్ళు కట్టే ధైర్యపు ధారాలే రక్షాబంధనాలు.వెలకట్టలేని ప్రేమ అనురాగాలకు విడదీయలేని బంధాలకు ప్రతీక రాఖి రాఖీ పౌర్ణమి సందర్భంగా సూర్య రేఖ న్యూస్ ప్రత్యేక కథనం.

**కళకళలాడుతున్న రాఖీ దుకాణాలు...**

రూపాయి నుండి మొదలై రూ.100 రూపాయల వరకు ఖరీదు చేసే రాఖీలు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి.రామాయంపేట లోని ఈ రాఖీల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.ఏ రాఖీ దుకాణం చూసిన కొనుగోలుదారులతో కిక్కిరిసి కనిపిస్తున్నాయి.ఉదయం నుంచి రాత్రి వరకు ఆయా దుకాణాలన్నీ సందడిగా కనిపిస్తున్నాయి.గతంలో కంటే ఈసారి రాఖీలు అనేక వెరైటీలు అందుబాటులోకి వచ్చాయి.ధర పరంగా కాస్త ఎక్కువైనప్పటికీ చూడముచ్చటగా కనిపించడంతో కొనుగోలుదారులు ఇష్టపడి మరీ వాటిని కొనుగోలు చేస్తున్నారు. మెటల్ ఉలెన్ స్టోన్ బొమ్మన జెగ్రీ కార్టూన్ వరి,కలకత్తా ఫ్యాన్సీ రుద్రాక్ష మ్యూజికల్ బ్యాచ్ గడియా వంటి రకరకాల రాఖీలు మార్కెట్లో లభ్యమవుతున్నాయి.ధరలు ఎక్కువగా ఉండటంతో చాలామంది 30 నుండి 100 లోపు ధర గల రాఖీలను మాత్రమే ఎక్కువగా కొంటున్నారు.సాధారణ రాఖీలు రూ.ఐదు నుంచి రూ.60 వరకు లభిస్తుండగా ముత్యాలు రాళ్లు పొదిగిన రాఖీలు మాత్రం రూ.50 నుంచి రూ.200 వరకు పలుకుతున్నాయి.

## సింగరేణి సంస్థ సాధించిన లాభాలు ప్రకటించని పక్షంలో ఐక్య పోరాటాలు

**సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి వెంకటస్వామి**



**మందమర్రి,ఆగస్టు08 (సూర్యరేఖ)** గత ఆర్థిక సంవత్సరం గడిచి నాలుగు నెలలు గడిచినప్పటికీ సింగరేణి సంస్థ 2024-25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన వాస్తవ లాభాలను యాజమాన్యం ప్రకటించకపోవడం సరికాద ని వెంటనే లాభాలను ప్రకటించని పక్షంలో ఐక్య ఉద్యమ పోరాటాలకు సిద్ధమని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ కార్యదర్శి సాంబారు వెంకటస్వామి స్పష్టం చేశారు.ఈ మేరకు గత ఆర్థిక సంవత్సరం సంస్థకు వచ్చిన లాభాలను ప్రకటించాలని కోరుతూ శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో ఏరియాలోని అన్ని గనులు,డిపార్ట్మెంట్లలో కార్మికుల సంతకాలు సేకరించి ఈ సందేశం చైర్మన్ కు చేరేలా ఆయా గని అధికారులకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత ఆర్థిక సంవత్సరం లాభాలను ప్రస్తావిస్తూ ఒక ప్రకటనలో చైర్మన్ రూ.5 వేలపై చిలుకు లాభాలు వచ్చాయని,ఆడిట్ తర్వాత పూర్తి లాభాలు తెలుస్తాయన్నారని,గత ఆర్థిక సంవత్సం గడిచి ఇప్పటికీ నాలుగు నెలలు గడిచినా యాజమాన్యం సంస్థకు వచ్చిన లాభాలను ప్రకటించకపోవడం సరికాదని అన్నారు. ప్రభుత్వం మారినా కార్మిక గుర్తింపు సంఘం మారినా లాభాల ప్రకటన తీరు మారడం లేదని విమర్శించారు.సంస్థ సాధించిన లాబాలను ప్రకటించకుండా యాజమాన్యం మీనమేషాలు లెక్కించడంపై కార్మికుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు.లాభాల వాటా పంపిణీపై గతంలో తాము గెలిచినప్పుడు జూన్, జూలైలో ఇప్పించామని గొప్పలు చెప్పుకున్న గుర్తింపు సంఘం నాయకులు ఆర్థిక సంవత్సరం ముగిసి ఐదు నెలలు అవుతున్నప్పటికీ యజమాన్యంతో లాభాలను ఎందుకు ప్రకటించడం లేదని ఆయన ప్రశ్నించారు.లాభాల ప్రకటనపై ఆలస్యం అవుతుండడంతో కార్మికులలో ప్రాతినిధ్య సంఘం తమ ప్రభావం కోల్పోతుందని,ప్రాతినిధ్య సంఘం పలుమార్లు వినతి పత్రాలు సమర్పించి,ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా యాజమాన్యం లాభాలు చెప్పకుండా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అన్నారు.ప్రతిపక్ష కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్న పట్టించుకోకపోవడం చూస్తుంటే కార్మిక సంఘాల ప్రభావం తగ్గించేలా ఉన్న లేబర్ కోడ్ లను పరోక్షంగా సంస్థలో అమలు చేస్తున్నట్లు స్పష్టమవుతుందని ఆయన ఆందోళన వ్యక్తపరిచారు. సింగరేణిలో పారిశ్రామిక అశాంతిని రేకెత్తించాలని ప్రభుత్వాలు యాజమాన్యాలు కలిసి కుట్ర పన్నుతున్నాయని కార్మికులలో కార్మిక సంఘాల ప్రభావాన్ని తగ్గించే చర్యలు చేపట్టడం సరైనది కాదన్నారు.గత ఆర్థిక సంవత్సరమే ఆలస్యం చేసి సగం లాభాలను పక్కకు పెట్టడం పట్ల కార్మికులు తీవ్ర నిరాశతో ఉన్నారని మళ్ళీ అలాంటి పనులు చేయకుండా సంస్థకు వచ్చిన వాస్తవ లాభాలు ప్రకటించి 35 శాతం లాభాల వాటా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్ సీనియర్ నాయకులు రామగిరి రామస్వామి అలువాల సంజీవ్,ఐలయ్య నాయకులు దెబ్బటి తిరుపతి,నాగవల్లి శ్రీధర్ సంకే వెంకటేష్,చీకటి వంశీ,దొండ నవీన్,అయిందాల శ్రీనివాస్ సత్యనారాయణలు,ఇంజనీర్ చంద్రమౌళి,బేతి భరత్,బుద్దే సురేష్,ధనిశెట్టి సురేష్,నామని సురేష్ విద్యాసాగర్,కార్మికులు పాల్గొన్నారు.

# అలీ బాబా నలభై దొంగలకు కేసీఆర్ కుటుంబానికి తేడా లేదు

కానీ వాళ్ళంతా ప్రతివ్రత లేరు అన్నట్టు మాట్లాడుతున్నారు
కేసీఆర్ కుటుంబం అవినీతికి ప్రొఫెసర్లు
ఖజానా దోచేయడం ఎలా అనే దాంట్లో ఎక్స్ పర్ట్ లు కేసీఆర్ కుటుంబ సభ్యులు
అడ్డంగా దోచి..నంగా నాచి మాటలు మాట్లాడుతున్నారు
దొంగలముటలోని సబ్యుడు కొత్త ప్రభాకర్ రెడ్డి మరీ సుద్దపూస మాటలు
కొత్త ప్రభాకర్ రెడ్డి నువ్వు నీ ఆస్తి పంచు.. మొగోడివ్ అనిపించుకో
దొంగలు మీరు.. నిందలు మాకా..?
టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గ రెడ్డి




**హైదరాబాద్ :** రాష్ట్రాన్ని దొరికిందల్లా అంచనాలకు లేకుండా దోసేశారు కేసీఆర్ కుటుంబం అని,అలీ బాబా నలభై దొంగల కు కేసీఆర్ కుటుంబానికి తేడా లేదు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గ రెడ్డి విమర్శించారు.శుక్రవారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లడుతు దొంగలముటలోని సబ్యుడు కొత్త ప్రభాకర్ రెడ్డి వాళ్ళంతా ప్రతివ్రత లేరు ప్రతివ్రత లేరు అన్నట్టు మరీ సుద్దపూస మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేసారు.. కేసీఆర్ కుటుంబం అవినీతికి ప్రొఫెసర్లని, అవినీతిని ఏలా చేయాలో నేర్పడం లో వారు దిట్ట అన్నారు. ఖజానా దోచేయడం ఎలా అనే దాంట్లో ఎక్స్ పర్ట్ లు కేసీఆర్ కుటుంబ సభ్యులుఅడ్డంగా దోచి..నంగా నాచి మాటలు మాట్లాడుతున్నారు దొంగలముటలోని సబ్యుడు కొత్త ప్రభాకర్ రెడ్డి మరీ సుద్దపూస మాటలు విని కార్యకర్తల మీటింగ్ లో ఎమోషన్ అయ్యా.. అది నా బలహీనత అని,కొత్త ప్రభాకర్ రెడ్డి..నా క్యారెక్టర్ ను అంచనా వేయలేవు,జగ్గారెడ్డి గురించి ఎవరిని అడిగినా చెప్తారు నా క్యారెక్టర్...నీ క్యారెక్టర్ కి తేడా చాలా ఉంది నీ దగ్గర ఉన్నంత ఆస్తి నాకు ఉంటే... రైతులకు పంచె వాణ్ణి అని అన్నారు.నా టైం బాగుంది వెయ్యి కోట్లు సంపాదించినా... జనం కి పంచుతానీవెంత...నీ జీవితం ఎంత.. నా వెంట్రుక కు కూడా పనికి రావు నువ్వు కొత్త ప్రభాకర్ రెడ్డి అని తీవ్ర స్థాయిలో జగ్గారెడ్డి ఫైర్ ఐనారు.నీవెంత... నీ జీవితం ఎంత..?నా వెంట్రుక కు కూడా పనికి రావు నువ్వు.మంత్రులు ప్రజలకు ఏదైనా చేద్దాం అంటే డబ్బులు ఎక్కడ ఉన్నాయి...మొత్తం నాకేశారు..నాశనం చేశారుజగ్గారెడ్డి గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడు. గరిబుల చుట్టూ నేను తిరుగుత . ప్రభాకర్ రెడ్డి చుట్టూ ఎవరు తిరుగుతరు. కేసీఆర్ కి పైసలు ఇవ్వాలి... బి ఫార్మ్ తెచ్చుకోవాలి ప్యాకేజీ ఇవ్వాలి బీ ఫారం తెచ్చుకోవాలి నువ్వు నేను నీలాగా ప్యాకేజీ లీడర్ కాదు నీ తిరుగ బి ఫార్మ్ కొనుక్కొని వచ్చిన నాయకుణ్ణి కాదుఅలీబాబా 40 దొంగల్లో ప్రభాకర్ ఒకడుకాళేశ్వరం లక్ష కోట్లలో 30 శాతం వేసుకున్న.. 30 వేల కోట్లు తినేసి ఉంటారుహరీష్ రావు ప్రాజెక్టు దగ్గర అందుకే పడుకున్నాడుదమ్ముందా ప్రభాకర్ రెడ్డి సమాధానం చెప్పు అని అవాల్ విసిరారు. దొంగలు మీరు.. నిందలు మాకా..?ఫాల్త్ మాటలు మాట్లాడుతున్నావుమీ పార్టీ తిరుగ మాది ప్రైవేటు కంపెనీ అనుకున్నావా..?ఔటర్ లీజుకు ఇచ్చి అందులో కొడితివిఅప్పులు తెచ్చి... అప్పుల్లో కూడా కమిషన్ కూడా కొట్టేశారుఎవ్వడు అట్లా చేయడు...కానీ ఃఖీూ వాళ్లు చేశారుఇసుక మాఫియం..అడ్డగోలుగా సంపాదించారు. లిక్కర్...పెద్దమ్మ గుడి కమాన్ నుండి మొదలుపెడితే మాదాపూర్ దాకా రోడ్డుకు లెఫ్ట్.. రైట్ రాత్రి 2 గంటల వరకు లొల్లి. పబ్బు.. లిక్కర్ దందా నే . నేను పోలీసులను అడిగితే కేటీఆర్ బావమరిది....సంతోష్ లది అని చెప్పారు రోడ్డుకు లెఫ్ట్ కేటీఆర్ బామ్మర్ది .. రైట్ సంతోష్ సుట్టాలది దందా..? నువ్వు మొగోడివ్ ఐతే....దీనిపై మాట్లాడు . కేసీఆర్ నీ తిట్టాలని లేకుండే ఇవాళ . కానీ ప్రభాకర్ రెడ్డి నన్ను తిట్టి... కేసీఆర్ నీ తిట్టించావు.కేసీఆర్ కూతురు ది పెద్ద దుకాణం . డిల్లీ లో దుకాణం తెరిచింది . కేజ్రీవాల్ కథ ముగించేసింది . డాన్ ల కంపనీ అయ్యింది కేసీఆర్ కుటుంబం అంత కాంగ్రెస్ వాళ్ళు దోచుకోవడానికి ఏముంది... ఏం మిగిల్చిండు కేసీఆర్భూ కబ్జా లో కేసీఆర్ కుటుంబం ఎక్స్ పర్ట్. చెరువులు కూడా మిగిల్చలేదు. రేవంత్ రెడ్డి నీ ఎంత సతాయించారు ఈ కొడుకులు . రేవంత్..జగ్గారెడ్డి ఇద్దరిని సతాయించారు కేసీఆర్ . మేము ఇద్దరం కేసీఆర్ కుటుంబానికి ...... కాబట్టు . రేవంత్ అలా చేస్తే హార్ట్ ఎటాక్ లు వస్తాయిరేవంత్ రెడ్డి బెడ్ రూం లకు జొరించారు పోలీసుల నీ ఇంట్లో పోలీసులు జొర్రితే ఎట్లా ఉండేది మీకు. కేసీఆర్ చేసిన దౌర్జన్యం లో రేవంత్ జీరో కూడా చేయడం లేదు . రేవంత్ మిమ్మల్ని కొడుతున్నాడా...తిడుతున్నాడా..? కొత్త ప్రభాకర్ రెడ్డి నువ్వు నీ ఆస్తి పంచు.. మొగోడివ్ అనిపించుకో నేను పంచడం లో మొగొన్ని కేసీఆర్ అరాచకాలు బయటా పెట్టాలని రేవంత్ ఆలోచన కాంగ్రెస్ లైన్ అది బీజేపీ వాళ్ళ మాటలు పట్టించుకోవద్దు . సమస్త మతాల కాపాడేది రాహుల్ గాంధీ కుటుంబం గాంధీ కుటుంబం నీ బీజేపీ వెంట పడుతూనే ఉంది కరెన్సీ మీద గాంధీ బొమ్మ లేకుండా చేయాలి అనేది బీజేపీ లైన్ బీజేపీ వాళ్ళది అంత బ్లాక్ మెయిల్ దందా ఎవడు ఎప్పుడూ దొరుకుతాడా అని చూస్తారు

# భవిష్యత్తులో రాష్ట్రంలో దేశంలో కెసిఆర్ కీలకపాత్ర పోషిస్తారు



**వనపర్తి :** అచ్చంపేట నియోజవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ విస్తృత సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కె.సి.ఆర్ 25ఏండ్ల ప్రస్థానంలో ఎన్నో అవమానాలు,ఓడిదుడుకులు,రాజకీయ సంక్షోభాలు తట్టుకొని తెలంగాణ ప్రయోజనాలు కాపాడుతూ పార్టీని ఆకాశమంత ఎత్తులో నిలిపారని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు ఓడిదుడుకులు ఉంటాయని అంతమాత్రానికి భయపడిపోయి పార్టీని వీడితే వారూ రాజకీయంగా ఆత్మహత్య చేసుకున్నట్లే అని స్పష్టం చేశారు. పార్టీని కాపాడేది కార్యకర్తలు మాత్రమే నాయకులు కాదని కార్యకర్తల బలమే పార్టీకి శ్రీరామరక్ష అని ఆయన అన్నారు. అచ్చంపేట నాయకులు,కార్యకర్తలు స్ఫూర్తిని చాటినారని స్వచ్ఛందంగా సమావేశం పెట్టుకొని ఎవ్వరు వెళ్ళినా మాకు కె.సి.ఆర్ నాయకత్వమే శిరోధార్యం అని చెప్పి నిలబడ్డారాని ప్రశంసించారు. త్వరలో మరిన్ని సమావేశాలు,శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేసి ఒక్కో మండలం ఒకరం ఇంచార్జ్ తీసుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దుందుభి మోగిస్తామని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నమ్మి ప్రజలు మోసపోయారని రైతు భరోసా, రైతు రుణ మాఫీ,రైతుకూలీలకు రైతు భరోసా,అత్తకూడలకు 2500, పింఛన్లు 4000అంటే నమ్మి ఆశపడ్డారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కొత్తవి ఇచ్చేవి దేవుడు ఎరుగు ఉన్న సంక్షేమ పథకాలు తొలగించారని,600రోజులలో రైతులు 600మంది ఆత్మహత్యలు చేసుకున్నారని విమర్శించారు. కృష్ణా, గోదావరి నది జలాలు సముద్రములో వృథాగా పోతుంటే నిలువరించలేని రేవంత్ సర్కార్ సన్నాసి సర్కార్ అని ఘాటుగా విమర్శించారు. యూరియా కొరత,కరెంట్ కోత,కొనుగోలు కోతలతో రేవంత్ కోతల పాలన చేస్తున్నారని దుయ్యబట్టారు. ఒక్క నాయకుడు పోతే వందలాది నాయకులను తయారు చేసే సత్తా కె.సి.ఆర్ కి ఉందని,నాయకులు కార్యకర్తలు మనోధైర్యం కోల్పోకుండా పని చేయాలని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశములో మాజీ ఎమ్మెల్యే మర్రి.జనార్ధన్ రెడ్డి అధ్యక్షత వహించగా జిల్లా మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మద్దూరు మండలంలో జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మిక పర్యటన



**సిద్దిపేట :** మద్దూరు మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెంటెన్స్ రిజిస్టర్ వెరిఫై చేసి మెడికల్ ఆఫీసర్ డా. రజిత లీవ్ లెటర్ జిల్లా వైద్య శాఖ అధికారులకు పంపించి సెలవు తీసుకున్నట్లు తెలపగా డిప్యూటీ డి ఎం అండ్ ఎచ్ ఓ కీ ఫోన్ లో మాట్లాడి నిజనిర్ధారణ చేసి అనుమతి లేనిదే సెలవు మంజూరు చేయవద్దని ఆదేశించారు. ఓపి రిజిస్టర్ వెరిఫై చేస్తూ మెడికల్ ఆఫీసర్ మాత్రమే ఓ పి రిజిస్టర్ రాయాలని నర్సులు రాస్తూ మీరే మెడిసిన్ లు ఇవ్వకూడదని హేచ్చరించారు. ఆయుష్ డాక్టర్ నాజ్య తో మాట్లాడుతూ మండలంలో చేస్తున్న ఆక్టివిటీస్ గురించి అడిగారు. ల్యాబ్ గదినీ వెరిఫై చేస్తూ రోజు వారిగా ఎన్ని పరీక్షలు నిర్వహిస్తారనీ ఆరా తీశారు. స్టోర్ గదిలో పరిశీలిస్తూ పలు రకాల మెడిసిన్ లను చెక్ చేశారు కాలం చెల్లిన మెడిసిన్ లను వాడకూడదని ఎల్లప్పుడూ పరిశీలిస్తూ ఉండాలని ఆదేశించారు.మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు గ్రౌండింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. 21 ఇండ్లు శాంక్షన్ కి 21 గ్రౌండింగ్ అయ్యాయని ఏం పి ఓ కలెక్టర్ కి తెలిపారు. నిర్మాణంలో ఉన్న చిలుక లక్ష్మి ఇంటిని పరిశీలిస్తూ ఇంజనీర్ అధికారులు బేస్ మెంట్ పూర్తయిన ఫోటోలు తీసుకున్న పేమెంట్ రాలేదని అడగ్గా ఏలాంటి సాంకేతిక సమస్యలు లేకుంటే అతి త్వరలో మీ అకౌంట్లో జమవుతాయని తెలిపారు. మోతే చంద్రమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తూ బేస్మెంట్ పూర్తి మొదటి విడత పేమెంట్ వచ్చినట్లు కలెక్టర్కు తెలిపారు. ఇంటి నిర్మాణం వేగంగా పూర్తి చేసి గృహప్రవేశం చేయాలని సూచించారు.మండలంలోని లద్నూరు గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనికి చేశారు. మధ్యాహ్నం 12:00 గంటలు అయిన కూడా పిఎచ్ సి లో డాక్టర్ సుదీర్ రాజు తప్ప డాక్టర్లు అర్జున్ రాజు, మహేందర్ లు గైర్హాజరు పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేస్తూ కంటి వైద్య డాక్టర్ భాస్కర్ రెడ్డి రిజిస్టర్ లో సంతకం పెట్టి ఫీల్డ్ లో వెళ్లినట్లుగా తెలపగా ఫోన్ వీడియో కాల్ లో ఫీల్డ్ లో లేకుండా బయట ఉన్నట్లు గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు. డిఎం అండ్ ఎచ్ ఓ కీ ఫోన్ చేసి గైర్హాజరైనా డాక్టర్లు, కంటి డాక్టర్ పైన విచారణ జరిపి కఠిన యాక్షన్ తీసుకోవలసిందిగా అలాగే ఇద్దరు స్టాఫ్ నర్సు డిప్యూటేషన్ లు రద్దు చెయ్యాలని డిఎంఅండ్ఎచ్ఓ కీ ఫోన్ చేసి ఆదేశించారు. గ్రామస్తులు గ్రామంలో ఫైలేరియా బారిన పడిన వారి సంఖ్య పెరుగుతున్నందున ఫైలేరియా క్యాంపు నిర్వహించాలనీ కలెక్టర్ ని కోరగా వెంటనే స్పందించి ఫైలేరియా క్యాంపు తప్పనిసరిగా పెట్టిస్తానని పిహెచ్సిలో పైలేరియాకు సంబంధించి మందులు అందుబాటులో ఉంటాయని హామీ ఇచ్చారు. 24/7 అందుబాటులో ఉండాలని బయోమెట్రిక్ అటెండెన్స్ పెట్టాలని పలువురు గ్రామస్తులు కలెక్టర్ కి పిటిషన్ అందజేశారు. వైద్యం చేయడం లో నిర్లక్షం వహిస్తే సహించేది లేదని తప్పకుండా యాక్షన్ తీసుకుంటానని గ్రామస్తులకు కలెక్టర్ తెలిపారు. అలాగే పిఎచ్ సి లో మేజర్- మైనర్ రిపేర్లు వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.మద్దూరు మండలం తాసిల్దార్ కార్యాలయంలో భూభారతి అప్లికేషన్లో డిస్పోజల్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఏలాంటి కేసులు పెండింగ్లో ఉన్నాయో ఆన్లైన్లో పరిశీలించారు. డిస్పోజల్ ప్రక్రియ వేగంగా చేయాలని తాసిల్దార్ ను ఆదేశించారు.కలెక్టర్ వెంట తహసిల్దార్ రహీమ్, ఏంపిఓ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు

## 13,14వ తేదీన ప్రతి మండల గ్రామాల్లో తిరంగా యాత్రలు

భాజపా జిల్లా అధ్యక్షుడు నీలం చిన్నరాజులు



**కామారెడ్డి,ఆగస్టు08(సూర్యరేఖ)**ఈనెల 13,14వ తేదీన ప్రతి మండల గ్రామాలలో తిరంగా యాత్రలు చేయాలని భాజపా జిల్లా అధ్యక్షులు నీలం చిన్నరాజులు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్రశాఖ పిలుపుమేరకు స్వతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించే విభజన గాయాల స్మృతి దినం తిరంగా యాత్రలపై భాజపా కామారెడ్డి జిల్లా కార్యాలయంలో శుక్రవారం కార్యాశాల నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు నీలం చిన్నరాజులు హాజరై మాట్లాడారు.స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని ఇందుకోసం ప్రజలను జాగ్రత్త బాధ్యత ప్రతి భాజపా కార్యకర్తలపై ఉందని ఆయన అన్నారు.ఎంతోమంది త్యాగాల ఫలితమైన భారత స్వతంత్ర ఉద్యమం గురించి నేటి తరానికి అర్థమయ్యేలా వివరించాలని ఆయన అన్నారు. ఆగస్టు14న భారత్ పాకిస్తాన్ దేశాలు రెండుగా విభజించబడిన నాటి గాయాలు వివరించాలని ఆయన అన్నారు.మహిళా మోర్చా ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధుల విగ్రహాలను శుభ్రపరచి ఆవరణలో అంతా శుభ్రం చేయాలని ఆయన మహిళా కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అరుణతార జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, రవీందర్రావు వెంకటేష్,నాయకులు కిషన్రావు, మోటూరి శ్రీకాంత్,వేణు నరేందర్,కాసర్ల శ్రీనివాస్, రవీందర్ రాజగోపాల్,లింగారావు,సంతోష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## వంతెన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు


**కోరుట్ల :** మండలం సంగేమ్ ఏకిన్పూర్ గ్రామాల మధ్యలో వాగు పై గత ప్రభుత్వం వంతెన నిర్మాణం పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి నాసిరకం నిర్మాణానికి పూనుకుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆరోపించారు .. గతంలో అసంపూర్తి నిర్మాణం చేయడం సమీపంలోనే అశాస్త్రీయంగా చెక్ డ్యాములు నిర్మించడం వల్ల నిర్మాణం పూర్తికాకముందే పిల్లర్ కృంగిపోయిందని ఇకముందు ఇలాంటివి జరగకుండా చూడాలని కృష్ణారావు అన్నారు.ఇలాంటి అవకతవకలు జరగకుండా ఉండాలని రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి కోసం కోటిన్నర రూపాయలు మంజూరు చేసిందని కృష్ణారావు అన్నారు.. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాదిరిగా కాకుండా నిజాయితీగా పని చేయాలని అధికారులను కోరారు..

## కోరుట్ల మున్సిపల్ ఆధ్వర్యంలో స్వచ్ఛత బంధన్ - స్వచ్ఛ రాఖీ

**కోరుట్ల:** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు పట్టణంలో కల్లూరు రోడ్ లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు, మెప్మా సిబ్బంది తమ వంతు బాధ్యతగా పరిసర ప్రాంతాలలో ఉన్న దుకాణాలకు వెళ్లి దుకాణదారులకు రాఖీలు కట్టి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని నిషేధించాలని, తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని వారికి అవగాహన కల్పిస్తూ ప్లాస్టిక్ నిషేధిస్తామని వారిచే వాగ్దానాలు చేపించారు.ఈ సంధర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్, మేనేజర్ శ్రీనివాస్,డి.ఈ సురేష్, అకౌంటెంట్ ఆఫీసర్ శివ కుమార్ లకు స్వచ్ఛ రాఖీ కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ కోరుట్ల మున్సిపల్ పరిధిలో పూర్తిస్థాయిలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని నిషేధించాలన్నారు. ప్రతి ఒక్క దుకాణదారుడు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని కోరారు.లేనిపక్షంలో అట్టి దుకాణం పై జరిమానాలు విధించబడతాయిని కమిషనర్ హెచ్చరించారు.

## అష్టలక్ష్మి దేవాలయంలో శ్రావణమాస వేడుకల్లో వరలక్ష్మీ వ్రతాలు

**కోరుట్ల :** పట్టణంలోని ఆదర్శ్ నగర్ లోని శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రావణమాస వేడుకల్లో భాగంగా అమ్మవారికి వరలక్ష్మి వ్రతాలు ప్రత్యేక కుంకుమ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి శ్రీ పెరుంబుదూరి శ్రీనివాసా చార్యలు మాట్లాడుతూ శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మీ వ్రతంగా జరుపుకోవడం ఒక హిందూ ఆచారం వరలక్ష్మి దేవత విష్ణు మూర్తి భార్య హిందూ మతం ప్రకారం ఈ పండగ విశిష్టమైనది వరాలు యిచ్చే దేవతగా వరలక్ష్మి దేవిని కొలుస్తారు.. ఈ పూజలు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల్లో అధికంగా స్త్రీలు కొలుస్తారు ఈ పండగను ముఖ్యంగా వివాహమైన మహిళలు నిర్వహిస్తారు ఈ రోజున దేవతను పూజిస్తే అష్టలక్ష్మి పూజలకు సమానం అనే నమ్మకంతో కుటుంబ సభ్యులు కూడా పాలుపంచుకుంటారు.. ముఖ్యంగా మంచి భర్త కుమారులు కలగాలని కూడా అమ్మాయిలు పూజిస్తారు ఈ దేవతను పూజిస్తే అష్టైశ్వర్యాలు అయిన సంపద భూమి శిక్షణ ప్రేమ కీర్తి శాంతి సంతోషం శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం మిగిలిన లక్ష్మి పూజల కంటే వరలక్ష్మి పూజ శ్రేష్టమని శాస్త్ర వచనం శ్రీహరికి ఇష్టమైన పైగా విష్ణువు జన్మ నక్షత్రమైన శ్రవణం పేరిట వచ్చే శ్రావణమాసంలో ఈ వ్రతం చేస్తే విశేష ఫలితాలు లభిస్తాయంటారు.. సర్వ మంగళ సంప్రాప్తి కోసం సకలాభీష్టాల కోసం నిత్య సుమంగళిగా తాము వర్ధిల్లాలని పుణ్యస్త్రీలు ఈ వ్రతం చేస్తారు.. అనంతరం ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రావణ మాస వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్ సుభద్ర దంపతుల తోపాటు ఎలిశెట్టి భూమారెడ్డి, ముత్యాల గంగాధర్, చౌటుకురి అంజయ్య, పురుషోత్తం, కోటగిరి మహేష్ ,ఇల్లెందుల వెంకట్రాములు, వెంకటేశ్వరరావు, చిలుక గంగాధర్, భూమయ్య, చందు శ్రీనివాస్, శేఖర్, మనోహర్, సతీష్ అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి, శ్రీ పెరుంబుదూరి శ్రీనివాసా చార్య, భక్తులు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆ టీమ్‌కు రామ్ చరణ్ స్పెషల్ విషెస్.. వైరలవుతోన్న పెద్ది షాట్!

ఏపీలో క్రికెట్ క్రీడా సమరానికి అంతా సిద్ధమైంది. ఇవాల్టి నుంచి ఏపీఎల్ టోర్నీ ప్రారంభం కానుంది. ఆంధ్ర ప్రీమియర్ లీగ్ నాలుగో సీజన్ నేటి నుంచే క్రికెట్ ఫ్యాన్స్‌ను అలరించనుంది. ఈ సందర్భంగా మెగా హీరో ఆ టీమ్‌కు ప్రత్యేకంగా విషెస్ తెలిపారు. విజయవాడ సన్ షైనర్స్ టీమ్‌కు అల్ ది బెస్ట్ చెప్పారు. దీంతో పాటు పెద్ది మూవీలోని క్రికెట్ షాట్‌ను రీ క్రియేట్ చేసిన వీడియోను పంచుకున్నారు. ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరలవుతోంది. మైత్రి మూవీ మేకర్స్ యాజమాన్యంలో విజయవాడ సన్ షైనర్స్ టీమ్ లీగ్‌లో పాల్గొంటొంది. ఈ సీజన్‌లో మొత్తం ఏడు జట్లు ఆడనున్నాయి. మెగా హీరో రామ్ చరణ్ ప్రస్తుతం బుచ్చిబాబు సనా డైరెక్షన్‌లో నటిస్తున్నారు. వీరిద్దరి కాంబోలో వస్తోన్న చిత్రానికి పెద్ది అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. రూరల్ క్రికెట్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. ఇందులో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ భామ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ సినిమాను సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్ పతాకంపై సంయుక్తంగా నిర్మిస్తున్నారు. కాగా.. ఈ ఏడాది ఏప్రిల్లో పెద్ది మూవీ గ్లింప్స్ విడుదల చేశారు. శ్రీరామనవమి సందర్భంగా విడుదల చేయగా.. రామ్ చరణ్ కొట్టిన క్రికెట్ షాట్ ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంది. క్రికెట్‌లో డిఫరెంట్ షాట్‌ను అభిమానులకు పరిచయం చేశారు. ఈ చిత్రంలో శివ రాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం ఏఆర్ రెహమాన్ అందిస్తున్నారు.




## ఓటీటీలోకి 'కొత్తపల్లిలో ఒకప్పుడు'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.?

'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య' లాంటి చిత్రాలతో సూపర్ హిట్‌లను అందుకున్న నిర్మాత ప్రవీణ పరుచూరి మెగాఫోన్ పట్టి దర్శకురాలిగా తెరకెక్కించిన చిత్రం 'కొత్తపల్లిలో ఒకప్పుడు' దగ్గుబాటి రానా ఈ సినిమాకు సమర్పకుడిగా వ్యవహరించగా.. పరచూరి విజయ్ ప్రవీణ ఆర్ట్స్ బ్యానర్‌పై గోపాలకృష్ణ పరుచూరి %ఁ% ప్రవీణ పరుచూరి నిర్మించారు. ఈ సినిమాతో మనోజ్ చంద్ర, మోనిక టి, ఉషా బోనెలను వంటి నూతన నటీనటులు వెండితెరకి పరిచయం అవ్వగా.. ఈ చిత్రం జూలై 18న ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో నడిచింది. అయితే ఈ చిత్రం తాజాగా ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక 'ఆహా' లో ఈ సినిమా ఆగష్టు 22 నుంచి విడుదల కాబోతున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. అది 1997 నాటి కొత్తపల్లి అనే మారుమూల గ్రామం కథ. ఊరి ప్రజలకు అప్పులిచ్చి, వడ్డీలతో పీడించేవాడు అప్పన్న (రవీంద్ర విజయ్). అతని దగ్గరే పనిచేసే రామకృష్ణ (మనోజ్ చంద్ర), ఆ ఊరి జమీందార్ రెడ్డి (బెనర్జీ) మనవరాలు సావిత్రి (మౌనిక)ని చిన్నతనం నుంచే ప్రేమిస్తాడు. అయితే, తన ప్రేమను ఆమెకు చెప్పే క్రమంలో అతనికి మరో అమ్మాయితో బలవంతంగా పెళ్లి ఫిక్స్ అవుతుంది. మరోవైపు, అప్పన్న ఆకస్మిక మరణం తర్వాత ఆ ఊరిలో ఎలాంటి మార్పులు చోటు చేసుకున్నాయి? రామకృష్ణ సావిత్రిని పెళ్లి చేసుకోవడానికి ఎలాంటి సవాళ్లను ఎదుర్కొన్నాడు? అప్పన్న పట్ల ఆ ఊరి జనానికి ఉన్న భయం అపారమైన భక్తిగా ఎలా మారింది? అప్పన్నకు, రెడ్డికి మధ్య ఉన్న వైరం ఏమిటి? అసలు చివరికి రామకృష్ణ ఎవరిని పెళ్లి చేసుకున్నాడు? వంటి ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే.



## నాగశౌర్య సినిమా నుంచి ఫస్ట్ సాంగ్ విడుదల

నాగశౌర్య హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'బ్యాడ్ బాయ్ కార్తీక్' నుంచి మొదటి సాంగ్ తాజాగా విడుదలైంది. ఇందులో హీరోయిన్‌గా 'విధి యాదవ్' కనిపించనుంది. దర్శకులు గౌతమ్ వాసుదేవ్ మీనన్, వైవీఎస్ చౌదరి, శ్రీను వైట్ల వద్ద దర్శకత్వం విభాగంలో పని చేసిన రామ్ దేశిన (రమేశ్) ఈ చిత్రం ద్వారా దర్శకునిగా పరిచయమవుతున్నారు. పలు విజయవంతమైన చిత్రాలకు సహ రచయితగా చేసిన రామ్ దేశిన అద్భుతమైన కథతో యాక్షన్ ఎంటర్‌టైనర్ మూవీతో రానున్నారు. శ్రీ వైష్ణవి ఫిల్మ్స్‌పై శ్రీనివాసరావు చింతలపూడి ఈ సినిమా నిర్మిస్తున్నారు. రాజేంద్ర ప్రసాద్, సాయికుమార్, సముద్ర ఖని, మైమ్ గోపి తదితరులు ఇందులో నటిస్తున్నారు. తాజాగా విడుదలైన 'నా మావ పిల్లనిత్తానన్నాడే..' పాటను కాసర్ల శ్యామ్ రచించగా.. హరిప్రియ, కారుణ్య ఆలపించారు. హారిస్ జైరాజ్ సంగీతం అందించారు.



## 41 ఏళ్ల వయసులో ఇరగదీస్తోన్న హీరోయిన్

ఇప్పుడు ఓటీటీలో సత్తా చాటుతుంది ఓ 41 ఏళ్ల హీరోయిన్. థియేటర్లలో కాకుండా ఆమె నటించిన చిత్రాలు, వెబ్ సిరీస్ మొత్తం సూపర్ హిట్టయ్యాయి. ఇప్పుడు అందం, అభినయంతో ఓటీటీ ప్రపంచంలో తనకంటూ ఓ పేరు సంపాదించుకుంది. సేక్రెడ్ గేమ్స్, పార్చ్, క్రిమినల్ జస్టిస్ వంటి షోలతో ఆమె రికార్డ్స్ బద్దలుకొట్టింది. విభిన్నమైన కంటెంట్.. వైవిధ్యమైన పాత్రలతో నటిగా ప్రశంసలు అందుకుంటుంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? ఆ హీరోయిన్ పేరు సుర్వీన్ చావ్లా. ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్ వీడియోలో రాబోతున్న అంధేరా చిత్రంలో కనిపించనుంది. ఈ మూవీ ఆగస్ట్ 14 నుంచి ప్రపంచవ్యాప్తంగా ప్రీమియర్ కానుంది. రాఘవ్ దర్ దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌లో ప్రియా బాపట్, కరణవీర్ మల్హోత్రా , ప్రజక్తా కోలి ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్నారు. ఇందులో సుర్వీన్ ప్రధాన పాత్ర పోషిస్తుంది. అంతకు ముందు నెట్ ఫ్లిక్స్ ఓటీటీలో స్ట్రీమింగ్ అయిన మాండ్లా మర్డర్స్ సిరీస్ లో అనన్య భరద్వాజ్ పాత్రలో అద్భుతమైన నటనతో కట్టిపడేసింది. ఈ సంవత్సరం, క్రిమినల్ జస్టిస్ సీజన్ 4 లో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకుంది. రానా నాయుడు సీజన్ 2 లోనూ నటించింది. గత కొన్ని సంవత్సరాలుగా ఆమె రంగ్‌బాజ్, సేక్రెడ్ గేమ్స్, పార్చ్ వంటి ఓటీటీ ప్రాజెక్టులలో కనిపించింది. ఇప్పుడు డిజిటల్ ప్రపంచంలో ఓటీటీలలో వచ్చే సినిమాలు, వెబ్ సిరీస్ లకు మరింత ఆదరణ లభిస్తుంది. ఈ క్రమంలోనే తాజాగా సుర్వీన్ చావ్లా తన అందం, సహజమైన నటనతో కట్టిపడేస్తుంది. ఈ డిజిటల్ ప్రపంచంలో ఈ అమ్మడు తనకంటూ గుర్తింపు సంపాదించుకుంది.



## నాని 'ద ప్యారడైజ్' ఫస్ట్ లుక్ చూశారా?

సినిమా సినిమాకు వైవిధ్యం చూపిస్తున్న నాని.. ఇప్పుడు మరోసారి క్రేజీ పాత్రతో రాబోతున్నాడు. 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ప్రస్తుతం నాని 'ద ప్యారడైజ్' మూవీ చేస్తున్నాడు. ఇదివరకే ఈ చిత్రం నుంచి గ్లింప్స్ రిలీజైంది. కాకపోతే నాని ఫేస్ రివీల్ చేయలేదు. ఇప్పుడు పూర్తిగా ముఖాన్ని చూపిస్తూ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. అలానే పాత్ర పేరుని కూడా బయటపెట్టారు. ఫుల్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న 'ప్యారడైజ్'లో నాని.. రెండు జడలతో కనిపించబోతున్నాడు. ఈ పాత్రకు జడల్ అనే పేరు ఫిక్స్ చేశారు. ఈ క్రమంలోనే తాజాగా ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. వారం పది రోజుల క్రితమే దీన్ని సోషల్ మీడియాలో పంచుకోవాలనుకున్నారు. కానీ 'కింగ్డమ్' రిలీజ్, తర్వాత సినీ కార్మికుల సమ్మె కారణంగా వాయిదా పడింది. ఇప్పుడు ఎ?ట్టకేలకు షేర్ చేశారు. ఇందులో నాని సరసన కాయదు లోహర్ హీరోయిన్ అని రూమర్స్ వస్తున్నాయి. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. అలానే హిందీ నటుడు రాఘవ్ జుయెల్ విలన్ కాగా.. మోహన్ బాబు, బాబు మోహన్ ప్రతినాయక పాత్రల్లో కనిపించబోతున్నారని టాక్. అనిరుధ్ సంగీతమందిస్తున్నాడు. ఇప్పటికే గ్లింప్స్ కోసం ఇచ్చిన మ్యూజిక్ ఎంత వైరల్ అయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వచ్చే ఏడాది మార్చి 26న మూవీ పాన్ ఇండియా వైడ్ థియేటర్లలోకి రానుంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,